నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

శనివారం నవంబర్ 02, 2024

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-పర్వతగిరి

దివంగత మాజీ ప్రధాని దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ తొలి మహిళ ప్రధానమంత్రిగా దేశం కోసం సర్వస్వం ధారపోసిన మహనీయురాలు ఇందిరాగాంధీ అన్నారు. బ్యాంకుల జాతీయకరణ, 20 సూత్రాల కార్యక్రమం వంటి విప్లవాత్మకంగా దేశ ప్రగతికి, పేదల అభ్యున్నతికి ఇందిరా గాంధీ తోడ్పడ్డారని అన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు కూసం రామచందర్, సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, ఏఎంసి మాజీ డైరెక్టర్ సునీల్ రావు, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ చిరికొండ వెంకన్న, మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, జిల్లా కో ఆప్షన్ మాజీ మెంబర్ ఎండి సర్వర్, బీసీ నాయకులు, ఎస్సీ నాయకులు, ఎస్టీ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



కాశిబుగ్గ : భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 40వ వర్ధంతి వేడుకలను గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. దేశాయిపేట, కాశిబుగ్గలలోని ఇందిరాగాంధీ విగ్రహాలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అయుబ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు శ్రమించిన ఇందిరా గాంధీ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోట్ల ప్రసాద్, దాసరి రాజేష్, కుసుమ సతీష్, జన్ను ప్రసన్న, కూచన రవీందర్, యాకూబ్ పాషా, అజాం, నర్సయ్య అఫ్జల్, ఖలీల్, స్వామి, శ్రీను, రాజు, దినేష్, ప్రమీల, సునీత, రజిత పాల్గొన్నారు.

గిర్మాజీపేటలో...

27వ డివిజన్ గోవిందరాజుల గుట్ట వద్ద పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన బడుగు బలహీన వర్గాల అభివద్ధి కోసం దేశ ప్రధానిగా ఇందిరా గాంధీ అనేక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ బాషిపాక సదానందం, శ్రీనివాస్, సందెల లాజర్, మంద శ్రీను, తైమూర్, కమల్, విశాల్, అన్వేష్ యాకుబ్, అమర్, యాదగిరి, రామకృష్ణ పాల్గొన్నారు

ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని జామాల్‌పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య, స్థానిక నాయకులు శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజ్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కనకయ్యను సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గరికపాటి రామారావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన మోడెం లక్ష్మమ్మ, పోతుగంటి వెంకటేశ్వర్లు, కొంగ మల్లయ్య, మల్యాల రవి ఇటీవల అనారోగ్యంతో మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, కల్లెడ సొసైటీ చైర్మన్ మనోజ్‌కుమార్‌గౌడ్, వడ్లకొండ మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ఉప్పలయ్య, తక్కలపల్లి సంపత్‌రావు, కరిమిళ్ల దుర్గారావు, జుట్టుకొండ పెద్ద నరసయ్య, కోటి, నాగన్న, దాడి సదానందం, పొడిశెట్టి దేవేందర్, పట్టాపురం ఎల్లగౌడ్, కొమురయ్య, బిక్షపతి, బైరి ఎల్లయ్య మందపురం ప్రభాకర్ మరియు బంధుమిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎంపీ రవిచంద్ర పరామర్శ

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన బల్దియా మాజీ డిప్యూటీ మేయర్ ఏంబాడి రవీందర్ ఇటీవల మరణించగా గురువారం రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పెరికవాడలోని రవీందర్ ఇంటికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మండిబజార్‌లోని ఖుర్షీద్‌హోటల్ యజమాని తల్లి వహీదా బేగం మరణించగా ఎంపీ రవిచంద్ర ఎల్బీనగర్‌లోని కుర్షిద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వెంట మరికల్ పోత సుధీర్ కుమార్, వేంరామచంద్రారెడ్డి ఉన్నారు.



ఎమ్మెల్యే చొరవతో చేతిపంపు మంజూరు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చొరవతో 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ స్మశాన వాటిక వద్ద గురువారం మున్సిపల్ అధికారులు హ్యాండ్ పంపు (బోర్) వేయించారు. ఎన్టీఆర్ నగర్ స్మశాన వాటిక వద్ద నీటి సౌకర్యం లేకపోవడంతో కాలనీలో ఎవరైనా చనిపోతే దహన సంస్కారాల అనంతరం ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్థానిక నాయకులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు స్మశాన వాటిక వద్ద బోర్ వేయించి గురువారం హ్యాండ్ పంప్ ఫిట్ చేశారు. ప్రజల ఇబ్బందులను దష్టిలో ఉంచుకొని అడిగిన వెంటనే బోరు మంజూరు చేయించిన ఎమ్మెల్యే నాగరాజుకు ఎన్టీఆర్ నగర్ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ పిసిసి సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ ఎన్టీఆర్ నగర్ అభివద్ధి కమిటీ అధ్యక్షుడు పిట్ట నగేష్, కోశాధికారి ఆర్మూర్ కుమార్ సలహాదారు కొత్తపల్లి యాదగిరి స్థానిక కాంగ్రెస్ నాయకులు బొల్లం రవి, ఓర్సు అంజయ్య, బుర్ర కుమార్, కొమ్ము శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 105వ ఆవిర్భావ వేడుకలను శివనగర్‌లోని తమ్మెర భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్మియా జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి కార్మిక సంఘంగా ఏర్పడిన ఏఐటీయూసీ దేశంలోని కార్మిక వర్గానికి అనేక హక్కులు సాధించి పెట్టిందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 77ఏండ్లు దాటినా ఇప్పటికీ ఒక్క పూట తిండికి నోచుకోని వారు 13వేల కోట్ల ప్రజలు ఉన్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పుల్లో ఉండగా దేశ సంపద మొత్తం కొది మంది చేతుల్లో ఉందన్నారు. ప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల న్యాయమైన హక్కులను పరిష్కరించాలని లేనియెడల కార్మిక ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు నాయకులు దండు లక్ష్మణ్, ఎండి ఖాసిం, దామర కష్ణ, సంఘీ ఏలేందర్, గుండె బద్రి, ఎండి యాకుబ్ ఖాన్, జాన్ పాల్, ఏకంబ్రా చారి, రాజేందర్, శరత్, వెంకటాద్రి, విక్టోరియా పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీతోనే బలహీనవర్గాల అభివృద్ధి

- ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. గురువారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కాశిబుగ్గలోని ఇందిరాగాంధీ విగ్రహానికి డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి ఎమ్మెల్సీ సారయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, ఓని స్వర్ణలత భాస్కర్, మాజీ కౌన్సిలర్ ధూపం సంపత్, మాజీ కార్పొరేటర్ జన్ను రవి నాయకులు బస్వరాజు కుమార్, కరాటే ప్రభాకర్, పరమేశ్వర్, మార్త ఆంజనేయులు, చింత కష్ణ, గోరంటాల రాజు, వెల్దండ లక్ష్మణ్, రామ యాదగిరి, సింగారపు జాన్సన్, పెండ్యాల కొమురయ్య, తోట బాలరాజు, రాచర్ల శ్రీను, దేవర ప్రసాద్, పెండ్యాల స్వరాజ్, వేముల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.





పట్టుబడిన బియ్యం పక్కదారి ?

750 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం..లారీ మాయం..
బంజరుపల్లిలో అర్ధరాత్రి అక్రమార్కుల దందా...!

నవతెలంగాణ-నర్సంపేట

నెక్కొండ మండలం బంజరుపల్లి గ్రామంలోని ఓ రైస్ మిల్లులో పట్టుబడిన 750 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం, లారీని పక్కదారి పట్టించినట్లు తెల్సుతుంది.. పీడీఎస్ బియ్యం దందాకు కొందరు అధికారుల సహకారం..నిత్యకృత్యంగా మారి దళారులకు కాసుల వర్షం కురుపిస్తుంది. ఏకంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగినా..దందా ఆగడం లేదు..ఈ నెల 17 అర్ధరాత్రి పీడీఎస్ బియ్యం పట్టుబడిన ఉధాంతం వెనుక ఉన్న మతలబు ఆలస్యంగా తెల్సింది. రైస్ మిల్లు వద్ద పట్టుబడిన 750 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం, లారీని కేసులో లేకుండా మాయం చేసినట్లు సమాచారం. ఈ దందాలో పెద్దమొత్తంలో చేతులు మారినట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. ఇందుకు సహకరించని సివిల్ సప్లయ్ డీటీని ఆ వెంటనే జిల్లా కార్యాలయానికి బదిలీ చేసిన వైనం అనుమానాలకు బలం చేకూరింది. ఆ రోజు అర్ధరాత్రి పట్టుబడిన బియ్యం దందా అంతా హైడ్రామాగా ముగించినట్లు తెల్సింది. ఏపీ29వీ 5225 అనే నెంబర్ కలిగిన లారీని, అందులో లోడు అయిన 750 క్వింటాళ్ల బియ్యాన్ని కేసులో లేకుండా తప్పించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. బియ్యంతో పాటు లారీ పట్టుబడిందని సివిల్ సప్లయ్ డీటీ పంచనామా నివేదికలో పేర్కొన్నట్లు తెల్సింది. డీటీ పంచనామాకు విరుద్ధంగా కేవలం 3 క్వింటాల్ బియ్యం మాత్రమే పట్టుబడిందని అధికారులు పేర్కొని చేతులు దులుపేసుకున్నారు. కాగా ఆ మరుసటి రోజు లారీ లేదు, అందులో బియ్యం మాయమైయ్యాయి. ఈ విషయంపై సదరు సివిల్ సప్లయ్ అధికారిని దళారులు నయానో బయానో నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ససేమిరా అన్నట్లు సమాచారం. రాజకీయంగా పలుకుబడిన ఆ రైస్ మిల్లు యజమాని ఓ పెద్ద మనిషి చలువతో ఉన్నఫలంగా డీటీ విధులను జిల్లా కేంద్రానికి మార్చేసి ఈ కేసును పక్కదారి పట్టించినట్లు విమర్శలు వెలువడుతున్నాయి. ఇప్పటికైనా ఈ అక్రమ దందా వ్యవహారంపై పోలీసు కమిషనర్ దృష్టి సారిస్తే అక్రమార్కుల బండారం బయటపడే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

కుల గణనపై శిక్షణ తరగతి

నవతెలంగాణ-రాయపర్తి

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల ఆరవ తేదీ నుంచి నిర్వహించనున్న కుల గణనపై శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగది నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్ మాట్లాడుతూ.. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అంశాలపై క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సామాజిక, ఆర్థిక, ఆదాయ, విద్య, రాజకీయ స్థితిగతుల వివరాలన్నింటిని సర్వేలో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ మేరకు పార్ట్ 1, పార్ట్ 2లో 75 ప్రశ్నలను రూపొందించిన్నట్లు ఈ సర్వే ఫారం మొత్తం 7 పేజీల్లో ఉంటాయన్నారు. కుటుంబ యజమాని, వ్యక్తిగత వివరాలు నమోదు, మతం, సామాజిక వర్గం, కులం, ఉప కులం, మాతభాష, వయసు, వైవాహిక పరిస్థితి, పాఠశాల వివరాలు, విద్యార్హతలు, ఉద్యోగం, ఉపాధి, కుల వత్తి, వార్షిక ఆదాయం, ఐటీ రిటర్న్, స్థిరాస్తులు, ధరణి పాస్ బుక్ నంబర్, రిజర్వేషన్ల వల్ల పొందిన ప్రయోజనాలు, గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి ఏమైనా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వివరాలు, తదితర అంశాలను నమోదు చేయాల్సి ఉంటుంది అని వివరించారు. తీసుకున్న రుణాలు, పశుసంపద, స్థిరాస్తి, చరాస్తి, రుషన్ కార్డు నంబర్, గృహం రకం, మరుగుదొడ్డి, గ్యాస్ కనెక్షన్ నంబర్, తదితర వివరాలను నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. సర్వే కోసం 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్‌ను నియమించనున్నాట్లు తెలిపారు. ఒక ఎన్యూమనరేటర్ పరిధిని ఒక బ్లాక్‌గా నిర్ణయించి పది బ్లాక్‌లకు కలిసి ఒక సూపర్‌వైజర్‌ను నియమించనునాట్లు ఉపోద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ప్రకాష్, ఏఓ వీరభద్రం, ఏపీఎం కిరణ్ కుమార్, ఐసీడీస్ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : కుటుంబ సర్వే లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ శంకర్ నాయక్ తెలిపారు.మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ఎన్యూమరేటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమంలో ఏపీఓ సుశీల్ కుమార్,ఆర్ఐలు మంద భారతి, కస్నానాయక్, పంచాయతీ కార్యదర్శులు, ఎన్యూమరేటర్లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



నల్లబెల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ను అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని నల్లబెల్లి ఎంపీడీవో జి నరసింహమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రామ అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా అధికారులకు సూచనలు చేసి మార్గదర్శకాలను తెలియజేశారు.కార్యక్రమంలో తాసిల్దార్ కష్ణ, ఏఎస్ఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్, ఐకెపి ఎపిఎం, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులు, వీవోలు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : సామాజిక ఆర్థిక సర్వేను విజయవంతం చేయాలని ఎమ్మార్వో ఫణి కుమార్, ఎంపిడిఓ శ్రీవాణి అన్నారు.శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లాస్థాయి అధికారుల ఆదేశానుసారం ఎమ్మార్వో,ఎంపిడిఓల ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుండి సామాజిక ఆర్థిక సర్వే జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సర్వే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీధర్ రాజు, కిషోర్, రణధీర్ సజన్ కుమార్, పంచాయితీ సెక్రటరీలు, ఏఇఓ లు,ఐసీడీఎస్ సూపర్ వైజర్, డాక్టర్ మంజీలాల్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు డీఎంహెచ్ఓగా గోపాలరావు

నవతెలంగాణ-ములుగు

వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న వైద్యులు, సిబ్బంది కలిసికట్టుగా ఐక్యమత్యంతో ఉండి అంకితభావంతో పని చేస్తేనే రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకొనగలమని నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ గోపాలరావు, బదిలీపై వెళ్లిన డాక్టర్ అప్పయ్య లను డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విపిన్ కుమార్, జిల్లా ప్రోగ్రామ్స్ ఆఫీసర్స్, కార్యాలయ సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులు ఆర్‌బిఎస్‌కే ప్రోగ్రాం డాక్టర్స్ డెమో ఏఎంఓ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సబ్ యూనిట్ ఆఫీసర్స్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్స్ ఫార్మసిస్టులు, కార్యాలయ డిఇవోస్ సిబ్బంది, కార్యాలయ సబ్ ఆర్డినెన్స్ మొదలగువారు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు.అనంతరం నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ లక్ష్యాలను చేరాలంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తల మొదలుకొని వైద్యాధికారుల వరకు అందరూ కలిసికట్టుగా ఐక్యమత్యంతో ఉండి అంకితభావంతో పని చేస్తేనే రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బదిలీపై వెళ్లిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ములుగు జిల్లాలో మానవ వనరుల కొరత ఎక్కువగా ఉన్నప్పటికీని, జిల్లా కలెక్టర్ లా రాష్ట్ర అధికారుల సహాయ సహకారాలతో ముందుకు పోయామని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ విపిన్ ఐటీడీఏ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ క్రాంతి కుమార్, కుమార్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రణధీర్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ పవన్ డాక్టర్ భవ్యశ్రీ డెమో సంపత్ ఏఎంఓ దుర్గారావు డిపి ఎమోస్ సాంబయ్య సంజీవరావు, కార్యాలయ సూపరింటెంట్ విజయభాస్కర్ సీనియర్ అసిస్టెంట్ గణేష్ సబ్ యూనిట్ ఆఫీసర్స్ వెంకట్ రెడ్డి భూపాల్ రెడ్డి సాంబయ్య జిల్లా ఫార్మసీ స్టోర్ ఇన్చార్జి వినోద్ వ్యాక్సిన్ ఇంచార్జ్ స్వామి, డిపిఎం ప్రవీణ్ శమా పర్వీన్ జూనియర్ అసిస్టెంట్, ధరణి పూజిత, డాటా ఎంట్రీ ఆఫీసర్స్ కిరణ్ అనిల్ సతీష్ శరత్ దివ్య నిఖిల్ యాదవ్ ఆఫీస్ సబ్ ఆర్డినేస్సు మొదలగు వారు పాల్గొన్నారు.



వరంగల్ డీఎంహెచ్‌గా డాక్టర్ సాంబశివరావు

నవతెలంగాణ-వరంగల్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ బి సాంబశివరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన డాక్టర్ కె వెంకటరమణ కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బదిలీ అయ్యా రు. వరంగల్ జిల్లాలో డిప్యూటీ డిఎంహెచ్వోగా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ ఎస్ గోపాల్‌రావు ములుగు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా బదిలీ అయ్యారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మశ్రీ తదితరులు పాల్గొ న్నారు.

డీఎంహెచ్ఓను కలిసిన యూనియన్ నాయకులు

వరంగల్ జిల్లా వైద్య అధికారిగా ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బి సాంబశివ రావును జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్ఛం అందజేశారు. ఆయన దష్టికి వైద్య ఉద్యోగుల సమస్యలను తీసుకెళ్లారు. అనంతరం డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు తప్పకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలు విజయ వంతం చేయాలని ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రామ రాజేష్ ఖన్నా, ఏకు చిరంజీవి,ఓషపాక సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర వివరాలతో సర్వే చేపట్టాలి

బల్దియా అదనపు కమిషనర్ జోనా

నవతెలంగాణ-వరంగల్

సమగ్ర వివరాలతో సర్వే చేపట్టాలని బల్దియా అదనపు కమిషనర్ జోనా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6నుండి 18వరకు సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ సర్వే నిర్వహించనున్న నేపథ్యంలో వరంగల్ జిల్లాలో గల బల్దియా పరిధి ప్రాంత (కాశీ బుగ్గ సర్కిల్) వార్డుల్లో సర్వే నిర్వహించు ఏన్యు మనేటర్లకు పోచమ్మ మైదాన్ అబ్బాస్ వేడుకల మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికైన మున్సిపల్ సిబ్బంది రిసోర్స్ పర్సనల్ అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, మున్సిపల్ బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్ల కు శిక్షణ అందజేయడం జరుగుతుందని ఇందుకోసం ప్రభుత్వం రూపొం దించిన 73 ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళిపై సంపూర్ణ అవగాహన కల్పించుకొని సమగ్ర సమాచారంతో సర్వే నిర్వహించాలని ఇందుకోసం ప్రతి ఎన్యుమనేటర్ వారికి కేటాయించిన గృహాల సంబంధిత సమాచార జాబితాను సిద్ధం చేసు కో వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్వోలు షహజాది బేగం, శ్రీనివాస్, సూపరింటెండెంట్ హ బీబ్, టీఎంసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



గోడ పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ మహా నగరంలో భద్రకాళి రోడ్ నందు అయ్యప్ప భక్త సేవా శ్రమములో గణపతిశర్మ ఆధ్వర్యంలో శుక్రవారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు టిఆర్ బాలసుబ్రహ్మణ్యశర్మ, నిర్వాహకులు గణపతిశర్మ మాట్లాడుతూ (శనివారం) నేటి నుండి కార్తీక మాసం ప్రారంభమవుతున్నదని చెప్పారు. ఆలయములో భక్తులందరిలో ఆధ్యా త్మిక శోభ సంతరించుకునే సంకల్పంతో ప్రతి ఏడాది వలే ఈ ఏడాది కూడా వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి రావాలని అన్నారు.

3న తెలంగాణ ఉద్యమకారుల సదస్సు

నవతెలంగాణ-నర్సంపేట



ఈ నెల 3న హనుకొండలోని పబ్లిక్ గార్డెన్‌లోని నేరళ్ల వేణుమాదవ్ ఆడిటోరియంలో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల సదస్సును జయప్రదం చేయాలని టీఎస్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ అంబటి శ్రీనివాస్ కోరారు. శుక్రవారం పట్టణంలో సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చండం కోసం ఉద్యమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు కదిలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాక్ డివిజన్ నాయకులు షేక్ జావెద్, గుంటి రామచంధర్, బొనగాని రవీందర్, సాంబరాతి మల్లేశం, మహిళా కోఆర్డినేటర్‌లు రామగిరి మాధవి, కాసాని పద్మ, మాటేటి రజిత, బొట్ల సరోజన, మట్టవాడ సుజాత, ఎర్ర జగన్మోహన్ రెడ్డి, సోల్తి సాయికుమార్, తేజావత్ జగన్ నాయక్, గుంటి సంజీవ, రాజశేఖర్,పండుగ శ్రీనివాస్, మోడెం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీ షర్టుల పంపిణీ

నవతెలంగాణ-చెన్నారావుపేట



చెన్నారావుపేట, నెక్కొండ మండలాల జోన్లకు సంబంధించి ఎంపికైన క్రీడాకారులకు చెన్నారావుపేట పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి తల్లిదండ్రులు తొగరు విజయ-గోవర్ధన్‌రెడ్డి జ్ఞాపకార్థం టీషర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై క్రీడాకారులకు టీ షర్టులను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాధావత్ విజేందర్, ప్రభుత్వ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు స్వప్న, సుధాకర్, బిక్షపతి, నర్సింహా రాములు, వెంకన్న, ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణం కోసం వడ్లకొండకు చెందిన పంతంగి మణెమ్మ-శంకర్ తమవంతు సహాయంగా విరాళం 10,116 నగదు రూపకంగా శుక్రవారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆమడగాని రాజుయాదవ్ స్థానిక నాయకులు,గ్రామస్థులు పా

ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

- అమరుల సంస్మరణ సభలో ఎన్‌డి డిమాండ్

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట దండకారణ్యంలో ఆదివాసీ ప్రజలపై జరుపుతున్న దాడులను వెంటనే నిలిపివేయాలని న్యూ డెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఖిలా వరంగల్ పడమరకోటలో న్యూ డెమోక్రసీ నాయకుడు రాచర్ల బాలరాజు అధ్యక్షతన అమరుల సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ మానవ హక్కుల వేదిక జిల్లా నాయకుడు బండి కోటేశ్వరరావు పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు నగర అధ్యక్షుడు బన్న నర్సింగం, పి వై ఎల్ జిల్లా నాయకులు గంధ్రాతి హరిబాబు, గద్దల ప్రభాకర్, రాజు, ఏలియా, అక్బర్, రవి, కుమారస్వామి పాల్గొన్నారు.

జిల్లాలో వైభవంగా దీపావళి వేడుకలు

టపాసులు పేలుస్తూ సంబరాలు జరుపుకున్న
కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విడాకుల అశోక్

నవతెలంగాణ-ములుగు

జిల్లాలో ఊరు రా వాడవాడలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రాలతో పాటు పల్లెల్లో వాడవలగా ప్రజలు టపాసులు పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు పేల్చారు. అధికంగా గురువారం దీపావళి పండుగగా శుక్రవారం నోములు ఉన్నవారు ప్రతి ఇంట్లో శ్రీ కేదారేశ్వర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి పండుగ జరుపుకున్నారు. అనంతరం పిల్లాపాపలతో కలిసి టపాసులు వేస్తూ సంబరాలు జరుపుకున్నారు.



బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-దామెర

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంతో సాధ్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని సింగరాజుపల్లి గ్రామ ఆర్ అండ్‌బి రోడ్డు నుండి హరిచంద్రనాయక్‌తండా వరకు ఎస్‌టి ఎస్‌డిఎఫ్ నిధుల నుండి రూ.3.04 కోట్లతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత పాలకుల మూలంగా వెనుకకు వెళ్లిన గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గుర్తించి ప్రజలకు మెరుగైన రోడ్డు, రవాణా సౌకర్యాలు అందించడానికి కృషి చేస్తుందన్నారు. రహదారులు బాగుంటేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ప్రతి గ్రామానికి రహదారులు ఏర్పాటు చేయుటకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు రవాణా సౌకర్యం కల్పించేలా కృషి చేస్తానన్నారు. అనంతరం లాదెల్లా గ్రామ సమీపంలోని శివాలయం సందర్శించి శివాలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్యం ప్రకాష్‌రెడ్డి, సదిరం పోశయ్య, బీరం సుధాకర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ దామెర శంకర్, బిక్షపతి, రాసమల్ల కిరణ్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కులగణన సమగ్రంగా చేపట్టాలి

- జెడ్పీ సీఈవో విద్యులత



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ప్రభుత్వం చేపట్టిన కులగణను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు జెడ్పి సీఈఓ విద్యులత సూచించారు. కుల గణనపై బుధవారం ఎల్కతుర్తి రైతువేదికలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఈవో విద్యుల్లత మాట్లాడుతూ నవంబర్ 6 నుంచి 26 తేదీ వరకు ఈ కులగణన నిర్వహించనున్నట్లు చెప్పారు. సిబ్బందికి కేటాయించిన ఫార్మాట్‌లో వివరాలు సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్‌కుమార్, ఎంపీఓ రవిబాబు, పంచాయతీ కార్యదర్శులు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తున్న వ్యక్తి అరెస్ట్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

గంజాయి సేవిస్తున్న ఓ యువకుడిని ఎల్కతుర్తి పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ పులి రమేష్ వివరాలు వెల్లడించారు. సీఐ కథనం ప్రకారం ఎస్సై గోదారి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గుంటూర్ పల్లి క్రాస్ రోడ్ వద్ద గురువారం వాహనాలు తనిఖీ చేస్తుండగా, రోడ్డుపక్కన కారు, ద్విచక్ర వాహనంపై ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా కనిపించారు. పోలీసులు వారి వద్దకు వెళ్లగా కారులో ఉన్న ఎల్కతుర్తి మండలం దామెరకు చెందిన రొడ్డబోయిన శ్రీధర్ అనే వ్యక్తి పారిపోగా ద్విచక్ర వాహనంపై ఉన్న కమలాపూర్ మండలం శంభునిపల్లికి చెందిన ఇరువాల అన్వేష్ యువకుడిని పోలీసులు పట్టుకున్నారు. అతడిని తనిఖీ చేయగా 100 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైంది. కారులో తనిఖీ చేయగా 100 గ్రాముల గంజాయి కనిపించింది. శ్రీధర్ నుండి గంజాయి కొనుగోలు చేసి రోజూ సేవిస్తున్నట్లు అన్వేష్‌వెల్లడించాడు. కారు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని అన్వేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెల్లడించారు. గంజాయి విక్రేత రొడ్డబోయిన శ్రీధర్ కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. గంజాయి సేవిస్తున్న యువకుడిని పట్టుకున్న ఎస్సై రాజ్ కుమార్, హెడ్‌కానిస్టేబుల్ సారంగపాణి, విఠల్, కానిస్టేబుల్ తిరుపతిని బక్కయ్యలను సీఐ అభినందించారు. సమావేశంలో కానిస్టేబుల్ రాజు, నిరంజన్, రంజిత్, వలీ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో మహిళ అదృశ్యం

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రానికి ఓమహిళా అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన మట్టెడ మంజుల (49) చుట్టుపక్క గ్రామాల్లో అంగడి జరిగే రోజుల్లో ఆయా అంగళ్లోకి వెళ్లి పూలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తుంది. ఈ క్రమంలో అక్టోబర్ 28న మధ్యాహ్నం 12 గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్ళింది. రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో గ్రామంలో బంధువు ఇళ్లల్లో చుట్టుపక్క గ్రామాల్లో వెతికిన ఆచూకీ లభించలేదు. మంజుల ఇంటి నుండి వెళ్లినప్పుడు నీలి రంగు చీర, లేత ఆకుపచ్చరంగు జాకెట్టు ధరించి ఉంది. శుక్రవారం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో మంజుల కుమారుడు వంశీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు.

రేషన్‌షాపులు అందుబాటులో ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రంలోని రేషన్‌షాపులు అందరికీ అందుబాటులో ఉండే విధంగా లక్ష్మీపురం, గుడిదగ్గర ఏర్పాటు చేయాలని జీఎంపీస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లబెల్లి చిన్న రాజుయాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత కొనేళ్లుగా రేషన్ డీలర్ షాపులు అన్ని గ్రామంలో ఊరు మధ్యలో ఉండడంవల్ల అటు గుడి దగ్గరికి నుండి ఇటు లక్ష్మీపురం గ్రామస్తులకు రేషన్ బియ్యం తెచ్చుకోవాలంటే రెండు మైళ్ళ దూరం నడవవలసి వస్తుందన్నారు. దివ్యాంగులు, వృద్ధులు బియ్యం తెచ్చుకోవాలంటే ఎంతో ప్రయాసపడాల్సి వస్తుందని సంబంధిత అధికారులు స్పందించి ఈ పాత రేషన్ డీలర్ షాపులను కొన్ని మార్పులు చేసి ఒకటి లక్ష్మీపురం గ్రామంలో, ఒకటి గుడి దగ్గర ఏర్పాటు చేస్తే గ్రామ ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దీపావళి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని కాజీపేట సెయింట్‌ఆన్స్ హోం ఫర్ డిసేబుల్ ఆశ్రమంలో శుక్రవారం వృద్ధులకు కాకరవత్తులువరంగల్ రామన్నపేటలోని భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వృద్ధాప్యం అనేది ప్రతి మనిషికి సహజం అన్నారు. అలాగే ప్రతి మనిషికి కౌమారం, యవ్వనం, వృద్ధాప్యం సహజమన్నారు. వృద్ధులని చులకన భావంగా చూడకుండా వారిని ప్రేమతో, ఆప్యాయంతో దరిచేర్చుకోవాలన్నారు. వారి గతంలో జరిగిన సంఘటనలను, అనుభవాలను నేర్చుకొని ముందుకు సాగాలన్నారు. వారి అనుభవాలు మనకు ముందు చూపు అని భవిష్యత్తులో భావితరాల వారికి అవసరం అన్నారు.

ఈ సందర్భంగా సిస్టర్ నిర్మల మాట్లాడుతూ భారతి ట్రస్ట్ ద్వారా వృద్ధులలో ఆత్మవిశ్వాసం పెంచడం చాలా సంతోషకరమన్నారు.

ఈ కార్యక్రమంలో సిస్టర్ నిర్మల, ఆర్గనైజర్ శ్రవణ్, కో-ఆర్డినేటర్ మోహన్ వారణాసి, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమైనప్పుడే అధికారులకు గుర్తింపు

- ఎన్‌పీడీసీఎల్ ఏడిఈ దేవేందర్‌నాయక్



నవతెలంగాణ-శాయంపేట

ప్రజలతో మమేకమై పనిచేసినప్పుడే అధికారులకు తగిన గుర్తింపు లభిస్తుందని ఎన్పీడీసీఎల్ ఏడిఈ జె. దేవేందర్ నాయక్ అన్నారు. శాయంపేట మండలంలోని విద్యుత్ శాఖలో లైన్‌ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బోడ జయేందర్ ఉద్యోగ విరమణ సన్మాన సభ శాయంపేట విద్యుత్‌శాఖ కార్యాల యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. లైన్ ఇనిస్పెక్టర్ దంపతులను పూలమాలలు, శాలువా, మెమొంటోలతో సత్కరించారు. ఇటీవల బదిలీపై వెళ్లిన లైన్మెన్ లు సంతోష్, రాములను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ చందులాల్, సబ్ ఇంజనీర్ మాస్ చొక్కారావు, లైన్మెన్లు సోమ్లా నాయక్, సంపత్, అసిస్టెంట్ లైన్మెన్ సాగర్, శ్రీకాంత్, విష్ణు, స్వామి, రాజు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటా సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబసర్వే)ను పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఎన్యుమరేటర్లను ఆదేశించారు. శుక్రవారం కాజీపేట మండల పరిధిలోని చైతన్యపురికాలనీలో కొనసాగుతున్న ఇంటింటా సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే కొనసాగుతున్న విధానాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేగురించిన వివరాలను అధికారులతో పాటు ఎన్యుమరేటర్లను కలెక్టర్ అడిగితెలుసు కున్నారు. సర్వే అనంతరం ఇంటికి అతికిస్తున్న స్టిక్కర్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతీ ఇంటిని సర్వే చేయాలని అధికారులను ఎన్యుమారేటర్లను ఆదేశించారు. ఎన్యుమరేషన్ బ్లాక్ ప్రకారం సర్వే నిర్వహించాలన్నారు. మాస్టర్ మ్యాపు ప్రకారం ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రతీ ఇంటికి సంబంధించిన అన్ని వివరాలను ఎన్యుమరేటర్లు నమోదు చేయాలన్నారు.

ఎన్యుమరేషన్ బ్లాక్‌ల్లో ఎన్నెన్ని ఇండ్లు ఉన్నాయో సరిగా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సర్వేలో అన్ని వివరాలను కూడా జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్, తహసిల్దార్ బావ్‌సింగ్, వార్డు అధికారులతో పాటు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.


సర్వే సకాలంలో పూర్తి చేయాలి

హసన్‌పర్తి : ప్రతి గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల రంగాలలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సకాలంలో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. శుక్రవారం మండలంలోని జయగిరిలో ప్రస్తుతం జరుగుతున్న సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గృహానికి , హస్టళ్లకు స్టిక్కర్లు వేయాలని చూచించారు. ఒకవేళ ఎవ్వరైన గృహమునకు స్టిక్కర్లుకు వేయకుంటే పంచాయతీ కార్యదర్శులకు తెలిపాలని చూచించారు.

ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఎంపీవో కర్ణాకర్ రెడ్డి, ఎంపీఎస్‌వో, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎన్యుమారేటర్స్, సూపర్వైజర్‌లు పాల్గొన్నారు.

పొట్టకూటికోసం వస్తే కాటేస్తున్న కామాంధులు

- ప్రైవేట్ యూనివర్శిటీలో అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది ఆగడాలు
- మహిళా సిబ్బందికి భద్రత కరువు
- ప్రశ్నించిన ఉద్యోగులపై వేటు
- అడ్మినిస్ట్రేషన్ సిబ్బందికే వంతపాడుతున్న యాజమాన్యం
- బాత్‌రూముల్లో సీసీ కెమెరాల ఘటనపై మహిళ మండిపాటు
- ఆందోళనకు సిద్ధమవుతున్న మహిళా సంఘాలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

పొట్టకూటికోసం చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్న నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలపై కామాంధులు కన్నేసి కాటేస్తున్నారు. ప్రశ్నించిన వారిపై వేటు వేసి పైశాచికానందం పొందుతున్నారు. గ్రేటర్ వరంగల్ నగరంలో అదిఓ ప్రైవేట్‌యూనివర్శిటీ.

గతంలో పేరుమోసిన విద్యాసంస్థ. నేడు ఆ యూనివర్శిటీలో అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పనిచేసే కామాంధులతో అక్కడ పనిచేసే మహిళలు, యువతులకు భద్రత కరువైంది. సిబ్బందిని తమ కనుసైగలతో శాసించే అడ్మినిస్ట్రేషన్ పెద్దలు తమ కంటికి నచ్చిన మహిళలను లక్ష్యం చేసుకుని ఇబ్బందులు పెడుతూ లైంగికంగా వేధిస్తుండడంతో మహిళా ఉద్యోగులు కుటుంబసభ్యులకు చెప్పుకోలేక, మనసులో దాచుకోలేక తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారు. ఇటీవల ఒక మహిళ ఉద్యోగి లొంగడంలేదని ఆమెను బెదిరించి వశపరుచుకుని బాత్‌రూములో ఏకంగా వీడియో చిత్రీకరించారు. విద్యాబుద్ధులు చెప్పి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాల్సిన ప్రతిష్టాత్మక ప్రైవేట్ యూనివర్శిటీలో సభ్యసమాజం తలదించుకునేలా అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది మహిళలపై లైంగికదాడులకు పాల్పడుతున్నా యాజమాన్యం మిన్నకుండి పోవడంపట్ల మహిళా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కంటి తుడుపు చర్యగా బాధ్యులను తొలగించారు. కానీ బాత్‌రూముల్లో సీసీ కెమెరాలు అమర్చిన వారిని యాజమాన్యం విస్మరించడంపట్ల విద్యార్థినీల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు.

కొసమెరుపు ...

బాత్‌రూంలో అసభ్యకర ఘటన బయటకు రావడంతో యాజమాన్యం వారిని ఉద్యోగం నుండి తొలగించి వీడియోలు తీస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న వారిని యాజమాన్యం కాపాడుతుంది. అక్కడ ఎప్పటికీ మహిళ ఉద్యోగులకు భద్రత కరువైంది. అందమైన మహిళా ఉద్యోగులు పనిచేయాలంటే భయపడుతున్నారు. యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ మాత్రం అడ్మినిస్ట్రేషన్ సిబ్బందికే వత్తాసు పలుకుతూ ఊరుకోవడం గమనార్హం.

భద్రత కరువు...

యూనివర్సిటీలో ఉద్యోగం అంటే భద్రత ఉంటుందని చాలా మంది మహిళా ఉద్యోగులు పని చేయడానికి ఇష్టపడతారు. ఇలాంటి సంఘటనలు జరిగితే పని చేయడానికి ఎవరు ఇష్టపడతారు ? అక్కడ మహిళా ఉద్యోగులు పని చేయాలంటే భయపడుతున్నారు. లొంగితే ఒకరకం, లొంగకుంటే మరోరకం. జీవనోపాధి కోసం ఉద్యోగం చేయడానికి వస్తే అక్కడ కామాంధులు మహిళ ఉద్యోగులను లొంగదీసుకొని వీడియో తీసి భయపెడుతున్నారు. ఏది ఏమైనా ఆ ప్రైవేట్ యూనివర్సిటీలో పనిచేయాలంటే మహిళ ఉద్యోగులు భయపడుతున్నారు. ఇప్పటికైనా యాజమాన్యం, సంబంధిత అధికారులు చొరవ చూపి, వీడియో తీసి మహిళా ఉద్యోగులను బ్లాక్ మెల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకుంటే మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేసే అవకాశం ఉంది.

ఫోన్ పోగొట్టుకుంటే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి : సీపీ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సెల్‌ఫోన్ యజమానులు తాము ఫోన్ పోగొట్టుకుంటే చింతించవద్దని తక్షణమే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ల స్వాధీనానికి సంబంధించి సీసీఎస్ పోలీసు ల ఆధ్వర్యంలో సెల్‌ఫోన్ రికవరీ మేళా ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్లను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతులమీదుగా సెల్‌ఫోన్ యజమానులకు అందజేశారు. అనంతరం సీపీ అంబర్‌కిశోర్‌ఝా మాట్లాడుతూ దొంగతనం కాని పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల ఆచూకీ సీసీఎస్‌తో పాటు ప్రతీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు 8226 సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయగా ఇందులో 4931సెల్ ఫోన్లను గుర్తించి అందులో ఇప్పటి వరకు 3257 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని సెల్‌ఫోన్ యజమానులకు అందజేయడం జరిగిందని. గత వారంరోజులుగా సీసీఎస్ పోలీసులు శ్రమించి మరో 55కుపైగా సెల్‌ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని.సెల్‌ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్ సీఈఐఆర్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడినా వెంటనే సీఈఐఆర్ పోర్టల్ https://www.ceir.gov.inలో బ్లాక్‌చేసి సంబంధిత పోలీసుస్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో క్రైమ్ ఏసీపీ భోజరాజు, సీసీఎస్ ఇన్స్‌స్పెక్టర్లు బాలాజీ వరప్రసాద్, రఘుపతి రెడ్డి, ఐటీ కోర్ హెడ్ కానిస్టేబుల్ మాధవరావు,కానిస్టేబుల్ శ్రీనివాస్, ఐటీకోర్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

ధాన్యం తూకంలో తేడాలు వస్తే నిర్వాకులపై చర్యలు : ఎమ్మెల్యే జీఎస్ఆర్



నవతెలంగాణ-శాయంపేట

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని విక్రయించడానికి కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే నిర్వాకులు 40 కిలోల 650 గ్రాములకు మించి తూకం వేస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు. మండలంలోని జోగంపల్లి, కొప్పుల, వసంతాపూర్, సూర్యానాయక్ తండా, కాట్రపల్లి, ప్రగతిసింగారం, పత్తిపాక, మైలారం, గట్లకానిపర్తి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఎమ్మెల్యే జి ఎస్ఆర్ పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, రైతుల కళ్ళల్లో వెలుగులు చూడాలని గత పాలకులు చేయని విధంగా ఏకకాలంలో రెండు లక్షల పంట రుణమాఫీని చేసిందని గుర్తు చేశారు. రుణమాఫీ అందని రైతులు వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేస్తే మార్చి 31లోగా రుణమాఫీ చేస్తామన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన 10 నెలల కాలంలో రూ.63 వేల కోట్ల వడ్డీ చెల్లించింద న్నారు. కరువు పరిస్థితుల్లో కూడా 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, రూ.500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేసిందని, జనవరి ఒకటి నుండి రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు సన్నధాన్యం పండిస్తే మద్దతు ధర చెల్లించడమే కాక 500 బోనస్ చెల్లిస్తుందని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని తాలు లేకుండా 17 లోపు తేమశాతం ఉండేలా చూసుకోవాలని, నిర్వాహకులు ఎక్కువ తూకం వేస్తే ఉపేక్షించేది లేదని, మిల్లులలో కూడా ఎక్కువ తూకం వేసిన మిల్లులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రైతులకు అండగా నిలుస్తామని, సెంటర్ నడిపేవారు తమ వారైనా ఉపేక్షించేది లేదని, దోపిడీ, అవినీతి జరిగిన క్షమించేది లేదని హెచ్చరించారు. అనంతరం వ్యవసాయ, సహకార సంఘం అధికారులను కొనుగోలు కేంద్రాలపై నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, డైరెక్టర్ శానం కుమారస్వామి, వైద్యుల వెంకటరాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల ఏఎంసి మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ సర్పంచ్ లు అబ్బు ప్రకాష్ రెడ్డి, గోలి మాధురి మహేందర్ రెడ్డి, ఎంపిటిసిలు వావీలాల వేణుగోపాల ప్రసాద్, మాచర్ల మంగమ్మ రవి, నోడల్ ఆఫీసర్ విజయభాస్కర్ రెడ్డి, ఏవో గంగాజమున, ఆర్ ఐ లు రమేష్ ఖన్నా, రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒకే రోడ్డుకు రెండు శంకుస్థాపనలా ? : బీఆర్ఎస్

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో ఒకే రోడ్డుకు రెండు సార్లు శంకుస్థాపన చేసిన సంఘటన మండలంలో చర్చనీయాంశమైంది. బీఆర్ఎస్ నాయకుల విమర్శలకు తావిస్తోంది. గురువారం మండలంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సింగరాజు పల్లి బీటీ రోడ్డు నుండి హరిచంద్ర నాయక్ తండా వరకు ఎస్టీ ఎస్డిఎఫ్ నిధుల నుండి రూ.3.04 కోట్లతో రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదే రోడ్డును మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి 2023లో ఎస్టీ ఎస్‌డిఎఫ్ నిధుల నుండి రూ.3.04 కోట్ల తో శిలాఫలకానికి శంకుస్థాపన చేశారు. దీనితో బీఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు అవాక్కయ్యారు. పనులు ప్రారంభించింది లేదు కానీ శిలాఫలకాలు మాత్రం ఎవరికి వారే వేస్తుండడంతో మండల బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ జాకీర్ అలీ మాట్లాడుతూ ఎక్కువ నిధులను తీసుకురాకుండా బీఆర్ఎస్ హయాంలో నిర్మించి తలపెట్టిన నిధుల నుండి బీటి రోడ్డుకు శంకుస్థాపన చేయడం సరి కాదని అన్నారు.ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ మాజీ ఎంపీపీ కాగితాల శంకర్, పోలం కృపాకర్ రెడ్డి, పున్నంసంపత్, ఉప్పులసత్యం, కృష్ణమూర్తి, శివ తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలోనే ధాన్యం సన్నరకాలకు క్వింటాల్‌కు రూ.500లు బోనస్ : ఎమ్మెల్యే కడియం

- జూలై 2025 నాటికి గండిరామారం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తిచేసి వేలేరు మండలానికి సాగునీరందిస్తా
- అభివృద్ధిలో కడియం మార్క్ ఉండేలా పనిచేస్తా
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-వేలేరు

దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేయూత నివ్వాలని ధాన్యం సన్న రకాలకు రూ. 500 బోనస్ ఇస్తుందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం వేలేరు పీఏసీఎస్ చైర్మన్, డిసిఈబి డైరెక్టర్ గుండ్రెడ్డి రాజేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల కేంద్రం వేలేరులో ముఖ్యఅతిథిగా కడియం శ్రీహరి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 42లక్షల మంది రైతులకు 31 వేల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఐకెపి, పిఏసిఎస్, రైతు మిత్ర, ఇతర ఆర్గనైజేషన్ల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి గ్రామంలో నేడు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభిస్తుందని తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ 2320 సి గ్రేడ్ ధాన్యానికి రూ 2300 చెల్లించడంతో పాటు సన్న రకానికి దేశ చరిత్రలోనే రూ.500లుబోనస్ ప్రతి క్వింటాల్‌కు రైతుకు అందజేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు అందిపుచ్చుకొని దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని తెలిపారు. రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులకు 31 వేల కోట్ల రూపాయల రుణాలను మాఫీచేయడం జరుగుతున్నదని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయలను వారి బ్యాంకు ఖాతాలో జమ చేశామని, రుణమాఫీ మార్గదర్శకాలకు లోబడి అర్హత ఉన్న రైతుకు రుణ మాఫీ కానీయెడల తన దగ్గరకు వస్తే అధికారులతో మాట్లాడి రుణమాఫీ చేయిస్తానని భరోసా ఇచ్చారు. రుణమాఫీ మార్గదర్శకాల్లో 12 డిసెంబర్ 2018 ముందు రుణం తీసుకుంటే రుణమాఫీ వర్తించదని అన్నారు. రూ.2లక్షల పైన ఉన్న పంట రుణాలను కూడా మార్గదర్శ కాలకు లోబడి ఉంటే రూ.2 లక్షల వరకు రుణమాఫీ డిసెంబర్ 2024 లోగా ప్రభుత్వం చేస్తుందని తెలిపారు.

దేశంలో ఏ ఒక్క రాష్ట్రంలోనైనా ఒక సంవత్సర కాలంలో 42 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్ల రుణాలను మాఫీ చేయడం జరిగిందా ? అని రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శచేసే రాజకీయ పార్టీలకు, నాయకులకు సవాల్ విసిరారు. గతంలో రూ.14 కోట్ల నిధులతో మంజూరైన గండిరామారం ఎత్తిపోతల పథకం ద్వారా మూడు లిఫ్ట్ కాంపోనెంట్లలో ఒక కాంపోనెంట్ పూర్తయిందని ఇంకా రెండు కాంపోనెంట్లు పూర్తి చేసి జులై 2025 లోపు రాబోవు ఖరీఫ్ సీజన్ లోపు మద్దెలగూడెం, పీచర, శాలపల్లి మీదుగా వేలేరుతో పాటు మిగతా గ్రామాల్లోని చెరువులకు సాగునీరు తీసుకువస్తానని తెలిపారు. అలాగే మండలానికి కావలసిన ప్రభుత్వ కార్యాలయాలు తాసిల్దార్ ఎంపీడీవో కార్యాలయాలతో పాటు మిగతా కార్యాలయాలను కూడా పూర్తిచేసుకుని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు మండలంలో కడియం అభివృద్ధి మార్కు ఉండే విధంగా పని చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కోమి, ఏఈఓ రాజశేఖర్, మాజీ కుడా డైరెక్టర్ బిల్లాయాదగిరి, మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్, మాజీ జెడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి సంపత్, మండల కాంగ్రెస్ సమన్వయకర్త లక్ష్మణ్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుసేన్, నాయకులు జుర్రు సంపత్, జోడుముంతల సంపత్, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ధర్మసాగర్ : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ధాన్యం ఏ గ్రేడ్ 2,320, బీ గ్రేడ్ 2,300, సన్నరకానికి అదనంగా 500 బోనస్ చెల్లిస్తామన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు 2 లక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వాలు ప్రభుత్వపరంగా రావాల్సిన సబ్సిడీలను అందించలేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పు చేసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఓ వైపు బీఆర్ ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే, మరో వైపు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని స్పష్టం చేశారు.

దేశంలో ఎక్కడా కూడా కుల గణన జరగలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గానికి న్యాయం జరగాలనే ఆలోచనతో కుల గణన చేయాలని చారిత్రక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం నవంబర్ 6వ తేది నుండి తెలంగాణ రాష్ట్రంలో కుల గణన జరగబోతుందని పేర్కొన్నారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య ఉపాది ఇలా అనేక రంగాల పై సర్వే జరుగుతుందని తెలియజేశారు. ఈ సర్వే ప్రతి ఒక్కరికి ఉపయోగ పడుతుంది అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ వర్గాలకు చెందాలనే అంశాలు సర్వే ప్రకారం నిర్ధారణ చేయబడుతుందని తెలిపారు. ఈ సమగ్రసర్వేకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డిసిఓ నీరజ, స్పెషల్ ఆఫీసర్ రవీందర్, ఎంపీ డీవో అనిల్‌కుమార్, డిప్యూటీ తహసిల్దార్ మహేందర్, పిఏసిఎస్ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ యాదకుమార్, పిఏసిఎస్ డైరెక్టర్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఛాయాచిత్రంగా 'ట్రైబల్ బోనాలు'

వరల్డ్ ఫోటోజర్నలిజండేన పంతకానిరాజుకు అవార్డు



నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్ పంతకాని రాజు తీసిన ఫోటో "ట్రైబల్ బోనాలు" ఉత్తమ ఛాయాచిత్రం అవార్డుకు ఎంపికైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 'సృజనాత్మక,సాంస్కృతిక' సమితి ఆధ్వర్యంలో "ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్-ఐఐపిసి అకాడమీ ఆఫ్ ఇండియా-పీఏఎల్ సహకారంతో ఫోటో కాంటెస్ట్ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న పంతకాని రాజుకు అవార్డు లభించింది. వరల్డ్ ఫొటో జర్నలిజండే నవంబర్-1 సందర్భంగా నిర్వహించిన పోటీలో ఆదివాసీ గిరిజన జాతర బోనాలు ఛాయాచిత్రానికి గౌరవం దక్కింది. ఆయన చిత్రానికి ఈ అవార్డు రావడం గర్వంగా ఉందని, తనకు సహకరించిన ఈ ప్రాంత పాత్రికేయులు, ఫొటో జర్నలిస్టులకు, సహచరులకు ధన్యవాదాలు తెలిపారు.

అక్రమంగా మొరం దందా...

-కార్పొరేట్ కంపెనీల పేరిట భూములు -పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ శాఖ !



నవతెలంగాణ-చిట్యాల

జయశంకర్-భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నవాబుపేట గ్రామ శివారు శాంతినగర్ గుట్టల్లో నెల రోజులుగా టిప్పర్లతో మొరాన్ని అక్రమంగా తరలిస్తున్నారు. అరికట్టాల్సిన అధికార యంత్రాంగం పట్టనట్టు వ్యవహరిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో ఈ ప్రాంత దొరల పేర్ల మీద పహానీల్లో వేల ఎకరాల భూములు ఉన్నాయి. నక్సల్స్ ప్రాబల్యం అధికంగా ఉండడంతో దొరలు వాటిని వదిలివేశారు. వ్యవసాయం చేయకపోవడంతో గుట్టలుగా అడవిగా మారాయి. రానురాను నక్సల్స్ ప్రాబల్యం తగ్గడం, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడం, ధరణి, రైతు బంధు రావడంతో దొరలు మళ్ళీ గ్రామంలో ప్రత్యక్షమయ్యారు. ధరణిలో వందల ఎకరాల భూములకు దొంగ పట్టాలు చేయించుకున్నారు. వారికి సర్వే నంబర్లు తప్ప ఎలాంటి హద్దులు ఏర్పాటు చేసుకోలేదు. కొంతమంది నిరుపేదలు అందరూ వ్యవసాయం కూడా చేసుకుంటున్నారు. ఈ భూములను అధికారుల అండదండలతో పట్టా చేయించుకుని కార్పోరేట్ కంపెనీలకు అమ్ముకున్నారనే ఆరోపణలొస్తున్నాయి. ఈ ప్రాంతానికి సంబంధం లేని కొత్త కొత్త కంపెనీ పేర్లు ధరణి పట్టాలుగా వివిధ సర్వే నంబరుతో ధరణిలోకి ఎక్కాయి. సర్వే నంబర్లు 260, 276, 259, 236, 278, 258లోని భూములు సుమారు 200 నుంచి 300 ఎకరాలు మన్న, సావెరీ,బెనాట, సానియెర్, నిస్సి ప్రవేట్ ప్రాజెక్టు కంపెనీ లిమిటెడ్ పేర్లపై ధరణిలో చేర్చారని, ఇందులో గుట్టలు సైతం ఉండడం విమర్శలకు తావిస్తోంది. ఈ గుట్టలు కంపెనీల పేరుపై ఎలా పట్టాలు చేశారని పలువురు ప్రశ్నిస్తున్నారు. పట్టాలు ఉన్నాయి కానీ,



వాటికి సంబంధించిన పట్టాదారులు కంపెనీ ఓనర్‌లు ఈ ప్రాంతానికి వచ్చిన దాఖలాలు లేవని ఆరోపిస్తున్నారు. ఈ భూముల విలు మాత్రం కోట్ల రూపాయల్లో ఉన్నాయని, ఎలాగైనా అమ్మి సొమ్ము చేసుకోవాలని చూస్తున్నట్టు సమాచారం. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై డీల్ కుదుర్చుకొని, రోడ్డు పనులు ఎక్కడ జరిగినా ఈ ప్రాంత మొరాన్ని గుట్టలను తోడేస్తూ కోట్లు గడిస్తున్నారనే ఆరోపణలొస్తున్నాయి. అధికార యంత్రాంగం కూడా మామూళ్ల మత్తులో పట్టనట్టు వ్యవహరించడం శోచనీయం.

పర్మిషన్ ఇచ్చిందెవరు ?

గుట్టల్లో మొరాన్ని తరలించేందుకు పర్మిషన్ ఎవరిచ్చారో తెలపాలి. ఎంతో మంది భూమిలేని నిరుపేదలు కూలీ నాలి చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. వారి కోసం ప్రభుత్వం భూమి కేటాయించకుండా బడా కంపెనీలకు నాయకులకు కొమ్ముకాస్తూ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడంలో ఆంతర్యం ఏమిటి. జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే సంబంధిత అధికారులు స్పందించి శాంతినగర్ గుట్టల్లో వ్యవసాయ భూమిని రీ సర్వే చేయించి మొరం తరలింపుపై చర్యలు తీసుకోవాలి. లేదంటే ఆందోళనలు చేపడతాం.



: సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఎం మల్లేష్


భారీ వర్షంతో దెబ్బతిన్న పంటలు

సింగరేణి ఓసీ త్రీ నుండి వచ్చిన నీటి ప్రవాహంతో కొట్టుకుపోయిన పంటలు

ఆదుకోవాలని రైతుల వేడుకోలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలో రెండు రోజులు కురుస్తున్న అకాల భారీ వర్షంతో పంట పొలాలు నేలమట్టమయ్యాయి. సింగరేణి ఓసి త్రీ వరద ప్రవాహంతో మిర్చి పంటలు కొట్టుకుపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షంతో చేతికి అందే వరి పంట నేలమట్టం అయింది. మిర్చి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పత్తి తడిసి ముద్దయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నగరంపల్లి సమీపంలోని ఓసి త్రీ నుండి వచ్చిన నీటి ప్రవాహంతో నగరంపల్లి గ్రామానికి చెందిన గొర్రె రవికి చెందిన మూడు ఎకరాల మినుమ పంట కొట్టుకుపోయింది. ఇదే గ్రామానికి చెందిన ఇడవేన సంతోష్. మూడెకరాల మిర్చి, కొడారి ధనంజయ ఎకరం మిర్చి. ఈడబోయిన రవి 20 గుంటల మిర్చి, గొర్రె నాగరాజు ఎకరం మిర్చి, సింగరేణి ఓసి త్రీ నీటి ప్రవాహంతో కొట్టుకుపోయినట్లు బాధితులు తెలిపారు. సింగరేణి ఓసి త్రీ మూలంగా తమ పంటలు కొట్టుకుపోయాయని వీటికి నష్టపరిహారం అందించాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. గణపురం మండలంలో కురిసిన భారీ వర్షంతో పంటలు దెబ్బతిన్నాయని, సర్వే చేసి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా కృషి చేయాలని రైతులు బాధిత వేడుకుంటున్నారు.





గండ దీపం నుండి వెంకటేశ్వర స్వామి కొండలోకి రూట్ మ్యాప్

దేవదాయశాఖ జోనల్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రావు

నవతెలంగాణ రేగొండ

మండలంలోని తిరుమలగిరి శివారు బుగులోని గుట్టల్లో గండ దీపం నుండి వెంకటేశ్వర స్వామి కొండల్లోకి నేరుగా భక్తులు చేరుకునే విధంగా రూట్ మ్యాప్‌ను త్వరలోనే అమలు చేస్తామని వరంగల్ దేవదాయశాఖ జోనల్ డిప్యూటీ కమిషనర్ టి శ్రీకాంత్‌రావు అన్నారు. శుక్రవారం బుగులోని వెంకటేశ్వర స్వామి దర్శించుకుని అనంతరం గుట్టలపై ఉన్న గండ దీపానికి చేరుకొని, నేరుగా గండ దీపం నుండి వెంకటేశ్వర స్వామి సన్నిధికి భక్తులు చేరుకునే విధంగా గుట్టలను మ్యాప్ ను పరిశీలించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర పనులు పరిశీలించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ డీఈ చిమ్మని రమేష్ బాబు, వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్ సునీత, బుగులోని జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి, డైరెక్టర్లు కుర్మాచాలం వెంకటేశ్వర్లు, సుంకూ జితేందర్, కాంగ్రెస్ పార్టీ తిరుమలగిరి గ్రామ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, నాయకులు గంగుల రమణారెడ్డి, పల్నాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



నేను ఎలాంటి వసూళ్లకు పాల్పడలేదు

మాజీ జెడ్పిటీసీ మందల రాజిరెడ్డి

నవతెలంగాణ-మహదేవపూర్

దళితబంధు విషయంలో తాను పేదల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు మావోయిస్టులు విడుదల చేసిన లేఖలో నిజం లేదని మహాముత్తారం మాజీ జెడ్పీటీసీ మందల రాజిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వం దళితబంధు మొదటి, రెండవ విడతల్లో అమాయక దళితుల వద్ద నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు మావోయిస్టులు విడుదల చేసిన ప్రకటన తనకు బాధ కలిగించిందని అన్నారు. తాను 1992 నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్నానని, నాటి నుండ నేటి వరకు పేద ప్రజల వద్ద అక్రమంగా ఎలాంటి వసూళ్లకు పాల్పడలేదని చెప్పారు. రాజకీయంగా తాను మచ్చలేని జీవితాన్ని గడిపానని అందుకే తనకు ప్రజలు 10 ఏళ్ల పాటు పట్టం కట్టారని అన్నారు. కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు తన ఎదుగుదలను జీర్ణించుకోలేక తనపై తప్పుడు ప్రచారంతోపాటు, అసత్య ప్రకటనలు ఇప్పించారని అన్నారు.

నేడు బీసీ కులగణ ప్రజాభిప్రాయ సేకరణ

మహదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోట రాజబాబు

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు మధ్యాహ్నం 2గంటలకు బిసి కులగణన మీద కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని వర్గాలకు సంభందించిన వారి అభిప్రాయాలు తెలుసుకునేందుకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ పరిధి అన్ని మండలాలకు సంభందించిన మండల,గ్రామ శాఖల అధ్యక్షులు, అన్ని విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు , సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోట రాజబాబు శుక్రవారం ప్రకటనలో కోరారు.

భగత్‌సింగ్ కాలనీలో దీపావళి వేడుకలు

ఇంటి నెంబర్లు ఇవ్వాలని కాలనీవాసుల విజ్ఞప్తి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి పట్టణంలోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సర్వే నెంబర్ 280లో భగత్ సింగ్ కాలనీ ప్రజలు శుక్రవారం దీపావళి వేడుకను ఘనం గా నిర్వహించుకున్నారు. చెడుపై మంచి సాధించిన సందర్భంగా చేసుకునే దీపావళి పండుగను పురస్కరించుకొని భగత్ సింగ్ కాలనీలోని ప్రజలు సంతోషంగా వేడుకలను నిర్వహించుకున్నారు. భగత్ సింగ్ కాలనీవాసులు ఎండి యాకుబ్ పాషా, శేషగిరి, కొట్టకోల్ల భారతి మాట్లాడుతూ.. ప్రభుత్వం పేద ప్రజలు వేసుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్ ఇవ్వాలని, మంచినీటి వసతులు కల్పించాలని కోరారు. ఇందిరమ్మ పథకం కింద అందరికీ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. గత రెండు సంవత్సరాలుగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలు వేసుకున్న ఇండ్లకు న్యాయం చేయాలని కోరారు.

మల్హర్‌రావు : విజయానికి ప్రతీకగా చెప్పుకునే ఆనంద రవళి. దీపావళి పండుగ మండలంలోని అన్ని గ్రామాల్లో గురు, శుక్రవారాల్లో ప్రజలు ఘనంగా నిర్వహించారు. బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసిన వారికి అమ్మకాలు జోరుగా నడిచాయి. ఇళ్ల ఎదుట ప్రమిదులతో వెలుగులు విరజిమ్మాయి. దీపావళి సందర్భంగా మార్కెట్‌లో సందడి నెలకొంది.

మహాదేవపూర్ : మండల కేంద్రంతో అన్ని గ్రామాలలో గురువారం జరుపుకుంటే మహ దేవపూర్ మండలంలో మాత్రం శుక్రవారం నిర్వహించుకున్నారు. ఉదయాన్నే గోదావరిలో స్నానం చేసి దేవాల యంలో ప్రత్యేక దర్శనం చేసి సాయంత్రం పూట దీపావళి పండుగను జరుపుకున్నారు.



నృత్య కళాకారుణి అలకనందకు అవార్డులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

హైదరాబాద్ నగరం త్యాగరాయ గాన సభలో బుధవారం ఖమ్మం కెఎన్డి చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి నృత్య ప్రదర్శన పోటీలలో మండలంలోని ఆన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వర్ధమాన నృత్య కళాకారిణి బానోత్ అలకనంద రాథోడ్ తన నృత్య ప్రదర్శనతో అందరిని ఆకట్టుకుంది. జాతీయస్థాయి లెజెండ్, సీతార్ రెండు అవార్డులకు ఎంపిక అవుతూ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరైన ప్రముఖ తెలంగాణ సంఖ్య శాస్త్రవేత్త పద్మశ్రీ అవార్డు గ్రహిత దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కెఎన్డి ట్రస్ట్ చైర్మన్ చీమల కోటేశ్వరమ్మ, ప్రముఖ హాస్య నటుడు జబర్దస్త్ వెంకీ మంకీ, కవి గాయకులు ఎస్వీఆర్ వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్రగడ్డ రవి కుమార్ గౌడ్, అవదానుల హరిప్రసాద్,భూపాలపల్లి జిల్లా సీనియర్ డాన్స్ మాస్టర్ అధ్యక్షులు దుర్గం రమేష్, ఎస్‌సిసిఎల్ కొండి కుమార్, స్వర మధురిమ కల్చరల్ అకాడమీ ఖమ్మం అధ్యక్షులు ఇసనపల్లి నగేష్, సీనియర్ గాయకులు మల్లికార్జున్,చెరుకూరి రాజి, గోల్డ్ మ్యాన్ సూర్య భాయ్,తదితరులు పాల్గొన్నారు.



తాళం వేసిన రెండు ఇండ్లల్లో చోరీ...

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని నాగ వీధిలోని షేక్ చోటు మియా,షేక్ సలీం ల తాళం వేసిన రెండు ఇండ్లలో శుక్రవారం గుర్తుతెలియని దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. ఇంటికి వేసి ఉన్న తాళాన్ని పగలగొట్టి ఇంటిలో బీ రువా తెరిచి అందులోదాచుకున్న రెండు తులాల బంగారం,విలువైన వస్తు వులను దొంగలు ఎత్తుకెళ్లారని బాధితులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశా రు. దీంతో క్లూస్ టీం సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలను సేకరిస్తు న్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు.

ప్రమాదవశాత్తు లారీలో మంటలు

తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ -గణపురం



మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని రవాణా శాఖ కార్యాలయం పక్కన ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు సమీ పంలో గురువారం రాత్రి ప్రమాదవశాత్తు లారీలో మంటలు చెలరేగాయి. వివరాల ప్రకారం కేటిపిపికి బొగ్గు తీసుకువచ్చిన లారీ అన్లోడ్ చేసి తిరుగు ప్రయాణంలో పెట్రోల్ బంక్ ముందు ప్రధాన రహదారిపై నిలిపారు.లారీ యొక్క చక్రం అధిక వేడికి గురై ఒక్కసారిగా మంటలు చెలరేగి పొగలు క మ్ముకున్నాయి. వెంటనే అక్కడ ఉన్నవారు అప్రమత్తమై కేటిపిపి అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించడంతో హుటాహుటినా అగ్నిమా పక సిబ్బంది అగ్నిమాపక వాహన సహాయంతో మంటలను అదుపు చేశారు. బంకులో డీజిల్, పెట్రోల్, సిఎన్‌జి గ్యాస్ బంక్ కొనసాగుతోంది. దీంతో పెను ప్రమాదం తప్పిందని అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

మావోయిస్టు లేఖను ఖండిస్తున్నాం

మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు

నవతెలంగాణ-మహదేవపూర్



మావోయిస్టు రాష్ట్ర కమిటీ పేరిట విడుదలైన లేఖలో తనపై చేసిన అసత్య ఆరోపణలను ఖండిస్తున్నానని మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దళిత బంధు పథకం పేరుతో ఏ ఒక్కరిదగ్గరి నుండైనా డబ్బులు వసూలు చేసినట్లు నిరూపిస్తే ప్ర జాక్షేత్రంలో ఎలాంటి శిక్షకైనా తాను సిద్ధం అన్నారు. నిరుపేద కుటుంబం నుండి, కష్టపడి పైకి వచ్చినట్టు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నానని, ప్రజా సేవలో రాణిస్తున్నానని అన్నారు.

గోదావరిలో గల్లంతై ఇద్దరు యువకులు మృతి

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని అన్నారం సమీపంలో గోదావరి అవతల వైపు మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం సుందరసాల గ్రామంలో పండుగ పూట విషాదం నెలకొంది. శుక్రవారం గోదావరి లో స్నానానికి వెళ్లి ఇద్దరు విద్యార్థులు గల్లంతు కొండ అశ్విత్(19), దాసరి సాయి(16) మృతిచెందారు సంఘటన స్థలానికి చెన్నూరు పోలీసులు, గ్రామస్తులు చేరుకొని గల్లంతైన విద్యార్థులను పడవల ద్వారా గాలింపు చర్యలు చేపట్టి బయటకు తీశారు పండుగ పూట సుందరసాల గ్రామంలో, ముఖ్యంగా విద్యార్థుల కుటుంబా లలో విషాదం నెలకొంది.



ఎమ్మెల్యే జీఎస్సార్ పరామర్శ

నవతెలంగాణ-రేగొండ

రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లో గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. వివిధ కారణాలతో ఇటీవల రేగొండ మండల కేంద్రంలో చల్ల బతుకయ్య, కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేటలో అమ్ముల ఐలక్క, లకిడే రాజయ్య, వెంకటేశ్వర్లపల్లిలో దామ సాంబయ్య మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉమేష్ గౌడ్, పున్నం రవి సూరం వీరేందర్, నాయకులు మేకల బిక్షపతి రాజేశ్వరరావు, బ్రహ్మం రవి తిరుపతి,రాజు తదితరులు ఉన్నారు.

సుభిక్షంగా ఉండాలి : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మంథని నియోజకవర్గ, భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలతోపాటు రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఐటీ,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆకాంక్షించారు. శుక్రవారం దీపావళి పండుగ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలని పలు సూచనలు చేశారు. బాణాసంచాలు కాల్చే సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా చిన్నారులు పెద్దల సమక్షంలో బాణాసంచాలు కాల్చేలా చూడాలని సూచించారు. బాణసంచా విక్రయదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్, పురపాలక, పంచాయతీ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. బాణసంచా దుకాణాల వద్ద రక్షణ చర్యలు పాటించాలని, ఎక్కడ పడితే అక్కడ బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్‌లో తగిన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఏదేని ప్రమా దం వాటిల్లితే తక్షణ చర్యలు చేపట్టేందుకు అగ్నిమాపక వాహనాలు, ఇసుక, నీళ్ల డ్రమ్ములు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మహాముత్తారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఇటీవల అస్వ స్థతకు గురైన బాలికలకు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ విప్‌తో కలిసి హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రక్షిత, రేవతి, సునీత విద్యార్థినులను పరామర్శించి, అధైర్య పడొవద్దు ప్రభుత్వం అన్నివి దాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.

మాజీ జెడ్పీటీసీ భర్త పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన పలు బాధిత కుటుంబాల ను శుక్రవారంమాజీ జెడ్పీటీసీ భర్త, ప్రజా సేవకుడు గుడాల శ్రీనివాస్ పరామర్శించి సంతాపం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, మాజీ స్పీకర్ శ్రీపాదరావు అనుచరులు రంగు సదానందం, లింగాల నారాయణ మహాదేవపూర్ మైనార్టీ సెల్ పెద్దలు ఎండి యూసుఫ్‌ఖాన్ ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబాలను గుడాల శ్రీనివాస్ పరామర్శించారు. నారాయణ కుటుంబానికి రంగు సదానందం కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.

తిరుమల తిరుపతి దేవస్థానంకు తరలిన ధర్మ ప్రచార మండలి సభ్యులు

నవతెలంగాణ-గణపురం



మండలంలోని బస్వరాజపల్లి గ్రామ మహిళలు కోలాట బ ందం తిరుమల తిరుపతి దేవస్థానం వెళ్లినట్లు జిల్లా ధర్మ ప్రచార మండలి సభ్యులు ఆకుల సుభాష్ తెలిపారు. గురువారం తిరుమల అఖండ హరినామ సంకీర్తనకు వెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డ్యాగం రమాదేవి చెరుకు పెద్ద స్వప్న జీ కవిత, ఎస్ లక్ష్మి, స్వప్న, కె రమా, ఓ రమా, కె శ్రీలత, కె లక్ష్మి, వి సునీత, ఎం విజయ, కె శోభ, ఏ లక్ష్మి, డి రాజక్క, గట్టు రమేష్, తదితరులు పాల్గొన్నారు.



డివిజన్‌స్థాయి కబడ్డీ పోటీల్లో బొమ్మపూర్ జట్టుకు మొదటి బహుమతి

నవతెలంగాణ-మహదేవపూర్

ఎస్ఎఫ్ఐ కాటారం సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 29, 30 31 తేదీల్లో డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ జట్టు పాల్గొని మొదటి బహుమతి గెలుచుకుంది. టీంకు బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి రూ.10వేలు అందజేశారు. రెండవ బహుమతి తెలంగాణ వెంకటేశ్వర్లు రూ.5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు, కాటారం సబ్ డివిజన్ కార్యదర్శి కిషోర్, జిల్లా కమిటీ మెంబం ఆధ్వర్యంలో వారిని సన్మానించారు.

సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

సీఐ డి నరేష్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని భూపాల పల్లి సీఐ డి నరేష్ కుమార్ అన్నారు. గురువారం ఇటీవల మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితు లకు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ సహాయంతో తక్కువ సమయంలో కొత్తపల్లి రమణయ్య, ఊరెళ్ళ దేవక్క,వి ఉప్పలయ్య బాధితులకు వారి మొబైల్ ఫోన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... ప్రజలు సెల్ ఫోన్‌లు పోగొట్టుకుంటే తక్షణమే పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని అన్నారు.సీఈఐఆర్ పోర్టల్ సెల్ ఫోన్ నెంబర్‌తోపాటు పూర్తి వివ రాలు పొందుపరిచి ముగ్గురి ఫోన్లు రికవరీ చేసినట్టు చెప్పారు.

నేటి నుండి కోటగుళ్లలో కార్తీకమాసోత్సవాలు

పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శనివారం నవంబర్ 2వ తేదీ నేటి నుండి కార్తీక మాస ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. నవంబర్ 2 నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు నెల రోజులపాటు ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదేవిధంగా నెల రోజుల కార్యక్రమాల్లో భాగంగా కార్తీక వనభోజనాలు గోమాతలకు పూజలు సత్యనారాయణ వ్రతాలతో పాటు నవంబర్ 15న కార్తీకదీపం కార్యక్రమం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. సుమారు 10వేల మట్టి ప్రమిదలతో ఆలయాన్ని అలంకరించనున్నారు. ప్రతి సోమ, శుక్రవారంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించనున్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొనే వారు దీపోత్సవానికి నూనెను అందించేవారు ఆలయ నిర్వాహకులు నాగపూరి శ్రీనివాస్ గౌడ్, ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు(9949749675, 9100512458)ను సంప్రదించాలన్నారు.

కొనసాగుతున్న స్వీప్ కార్యక్రమాలు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం, జిల్లాలోని జనగామ, ఘనపూర్ (స్టేషన్), పాలకుర్తి నియోజకవర్గాల్లో స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టర్ల పార్టిసిపేషన్) కార్యక్రమాలు కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఎన్నికల వ్యవస్థలో ప్రజలు చురుకుగా పాల్గొనడం గురించి అవగాహన కల్పించడమే స్వీప్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. శుక్రవారం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించినట్లు, ప్రత్యేకంగా, జనగామలోని ఏకశిల డిగ్రీ కళాశాలలో జరిగిన ఓటరు నమోదు శిబిరంలో ఎన్నికల సిబ్బంది పాల్గొని, జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు చేరుకోనున్న విద్యార్థులకు ఫారం-6 దరఖాస్తులను పంపిణీ చేశారన్నారు. జనవరి 1, 2025 అర్హత తేదీకి 18 ఏళ్ల పూర్తి చేసుకున్నవారు ఫారం-6 ద్వారా ఆన్ లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని విద్యార్థులకు వివరించారన్నారు. తమ ఓటరు వివరాలలో ఏవైనా సవరణలు లేదా మార్పులు అవసరమైతే, ఫారం-8 దాఖలు చేయడం ద్వారా చేసుకోవచ్చని విద్యార్థులకు, పౌరులకు అవగాహన కల్పించారని కలెక్టర్ తెలిపారు.

బస్టాండ్‌లో దీపావళి వేడుకలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో డిపోమేనేజర్ స్వాతి భక్తి శ్రద్ధలతో లక్ష్మిపూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో డిపో సూపర్‌వైజర్లు ,ఉద్యోగులు, మహిళాకండక్టర్లు, మహిళా ప్రయాణీకులు పాల్గొన్నారు. పూజా కార్య క్రమం అనంతరం డిపో మేనేజర్ స్వాతి మహిళా ఉద్యోగులు, మహిళా ప్రయాణీకులకు వాయినాలు చెల్లించి ముచ్చటించి ఉద్యోగులకు ప్రయాణీకులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

గడ్డిమందుతాగి యువకుడు మృతి

నవతెలంగాణ-నర్మెట్ట



గడ్డి మందు తాగి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని అమ్మపురంలో చోటుచేసుకుంది. ఎస్ఐ నాగేష్ తెలిపిన వివరాల ప్రకారం అమ్మపురంకు చెందిన కుంటి వినయ్ (22) గురువారం ఉదయం అందాద 12 గంటలకు గడ్డి మందు కొనుక్కొని నర్మెట్ట లోని అంగడి బజార్లో తాగి చనిపోతున్నానని బంధువులకి తెలియజేయగా వెంటనే జనగాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం 11.50 గంటలకు మృతిచెందాడు. మృతుడి తండ్రి కుంటి ఎల్లయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే : ఎంపీడీవో

నవతెలంగాణ-లింగాలఘనపురం



ఇంటింటి సమగ్ర కుల సర్వే లో భాగంగా శుక్రవారం మండలం లోని కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో హౌస్‌లిస్టింగ్ ఏర్పాటు పై ఎన్యుమరేటర్లతో ఎంపిడిఓ జలంధర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈబీ మ్యాపుల అప్‌డేషన, ఈబీ హౌస్ లిస్టింగ్ గురించి వివరించారు. ఇంటింటికి సర్వే బృందంకు ప్రతి కుటుంబ వారు ఆధార్ కార్డు, ధరణి పోర్టు, ఓటరు గుర్తింపు కార్డు, తదితర వివరాలు చెప్పాలని తెలిపారు. ఈసందర్భంగా ఈబీహౌస్‌లిస్టింగ్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

డీఎంహెచ్‌ఓగా మల్లికార్జున రావు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా కే.మల్లికార్జున రావు శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. విధుల్లో చేరిన వెంటనే ఆయన జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ జఫర్‌గడ్



మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభిం చాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అన్నారు. మండలంలోని తిమ్మాపురం, కోనయిచలం, కోనూరు, రఘునాథ్‌పల్లి గ్రామాల్లో రైతు కల్లాలకు వద్దకు వెళ్లి, ధాన్యం రాశులను సందర్శించి రైతు బాధలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆయన మాట్లాడుతూ మరోవైపు అన్నదాతలను మబ్బులు అయోమయానికి గురిచేస్తున్నాయి. వరి కోతలు మొదలైరోజులు గడుస్తున్న ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రారంభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం కొనుగోలు లేకపోవడంతో, వర్షం వస్తే ధాన్యాన్ని కాపాడుకోలేని పరిస్థితులలో ప్రైవేటు వారికి తక్కువ ధరకు ధాన్యాన్ని రైతులు అమ్ముకుంటున్నారు. వాస్తవానికి ప్రభుత్వ మద్దతు ధర 2320 కింటానికి ద్వారా ఉన్న, రైతుల పరిస్థితులను ఆసరా చేసుకుని ప్రైవేటు వ్యక్తులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు ఆవేదన పడ్డారు. మండలంలో కొనుగోలు సెంటర్ తిమ్మంపేటలో ప్రారంభించి, వదిలివేయడం జరిగిందన్నారు. మిగతా గ్రామాలలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముతున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన పక్షంలో రైతులను సమీకరించి ప్రతి గ్రామంలో నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

వెంటనే ప్రభుత్వం కానీ, స్థానిక ఎమ్మెల్యే కలగజేసుకొని కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కొనుగోలు సెంటర్కు వచ్చిన రైతుల వరి ధాన్యానికి ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు సెంటర్లలో రైతులకు కనీస వసతులు కల్పించాలని అన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు తెలంగాణ రైతు సంఘం పక్షాన డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో శ్యాగ యాదగిరి, సోడియం గంగరాజూ,శాగ శ్రీనివాస్,సాగ వెంకన్న, కోలా శ్రీకాంత్, అనుమానం మహేందర్, నాగరాజు, శ్రావణబోయిన శంకర్ ,సిక్కొండ భరత్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని ముంబై జెడ్పి హెచ్‌ఎస్ పాఠశాల లో 120 మంది విద్యార్థులకు దాత రాపాక సోమన్న స్పోర్ట్స్ దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థుల కష్టపడి ఉన్నత శిఖరాలను ఎదగాలని ప్రతి విద్యార్థి పోటీ తత్వంతో విద్యను అభ్యసించాలన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ సీనియర్ నాయకులు వెంగళరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదానం

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రతి నెల అమావాస్యను పురస్కరించుకొని పాలకుర్తి లో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నదానం దాత, మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్ తెలిపారు. పాలకుర్తిలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో అన్నదానం దాతలు అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరు మధు, రామగిరి నాగరాజు లు మాట్లాడుతూ ప్రతి నెలలో వచ్చే అమావాస్య సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. పేదలకు సేవ చేయాలనే లక్ష్యం తో ఆర్య వైశ్యులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. అన్నదాన కార్యక్రమం పట్ల దాతలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గజ్జి సంతోష్ కుమార్, ఐ వి ఎఫ్ మండల అధ్యక్షుడు విద్యాల సోమన్న, అల్లాడి వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి : డీఆర్‌డీవో వసంత

నవతెలంగాణ-పాలకుర్తి



ఈనెల 6 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ను ఇంటింటికి వెళ్లి ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని డి ఆర్ డి ఓ పి డి, మండల ప్రత్యేక అధికారి వసంత సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు సర్వే పై అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో 150 ఇండ్లక వివరాలను రెండు రోజుల్లో ఆయా టీం లీడర్లు వివరాలు సేకరించాలని సూచించారు. గ్రామాల్లో ఎన్ని ఇండ్లు ఉన్న 150 ఇండ్లకు ఒక టీం ను ఏర్పాటు చేశామని తెలిపారు. 6వ తేదీ నుండి చేపట్టే సర్వేకు ముందు రోజే గ్రామాల్లో టామ్ టామ్ చేయించాలని సూచించారు. సర్వే పట్ల నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. సర్వే ఫారంలో పొందుపరిచిన వివరాలన్నింటినీ క్లుప్తంగా సేకరించి నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆకుల రాములు, ఎంపీఓ రవీందర్ తోపాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-జనగామ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తో కలిసి కలెక్టర్ జనగామ మున్సిపాలిటీలోని 21,22,25 వార్డుల్లో పర్యటించి అధికారులు చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రొఫార్మాను క్షుణ్ణంగా చదివి ఎలాంటి తప్పులులేకుండా వివరాలను పొందుపరచాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి వివరాలను సేకరించాలని తెలిపారు. మ్యాప్ ఆధారంగా సర్వే చేపట్టాలనిఅధికారులకు సూచించారు.

కలెక్టర్ వెంట మున్సిపల్ అధికారులు, సూపర్‌వైజర్‌లు, ఎన్యుమరేటర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివరాలను పర్యవేక్షణ బృందానికి అందించాలి

జనగామ కలెక్టరేట్ : జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల పనితీరును పర్యవేక్షణ బృందం సందర్శించి పరిశీలిస్తున్నందున సంబంధిత అధికారులు సమగ్ర వివరాలను అందించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అభివృద్ధి పరిశీలించేందుకు కేరళరాష్ట్రం తిరువనంతపురంలోని డైరెక్టర్, సెంటర్‌ఫర్‌రూరల్ మేనేజ్‌మెంట్, అండ్ డెవలప్మెంట్ నుండి వచ్చిన జాతీయస్థాయి మానిటరింగ్ బృంద సభ్యులు జుబేద్ కివీస్, జన్సిలారెన్స్ జిల్లాలోని సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయస్థాయి పర్యవేక్షణ బృందం 2024 నవంబర్ 1 నుండి 8 వరకు జిల్లాలో పర్యటించి సుమారు 12కేంద్ర అభివృద్ధి పథకాల పనితీరును పరిశీలించనున్నట్లు తెలిపారు.

జనగామ జిల్లాలో చేపడుతున్న గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని సెంటర్ ఫర్‌రూరల్ మేనేజ్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ తిరువనంతపురం, కేరళ డైరెక్టర్‌ను ఆదేశించి ఉన్నారని, అందుకుగాను కేంద్ర బృందం జిల్లాలో పర్యటించ నున్నదన్నారు. జిల్లాలో 4 మండలాలైన జనగామ, దేవరుప్పుల, స్టేషన్‌ఘన్‌పూర్, కొడకండ్ల మండలాల్లో ఒక్కొక్క మండలంలో ఐదు గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని 20 గ్రామ పంచాయతీ లలో 10 గ్రామపంచాయతీ లను తప్పక సందర్శించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, దీన దయాళ్ అంత్యోదయయోజన, ఆసరా పెన్షన్లు, ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన పథకం కింద వాటర్ షెడ్లు, చెక్ డ్యాములు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద పంచాయతీరాజ్ శాఖ రహదారులు, డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మోడరైజేషన్ కింద చేపట్టిన అభివృద్ధి పథకాలను పర్యవేక్షిస్తున్నందున సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణలో చేపడుతున్నందున సహకరించాలన్నారు.

ఈ సమావేశంలో జడ్పి డిప్యూటీ సిఈఓ సరిత, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారులు శ్రీనివాస్, చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి రాగానే కాంటాలు వేయాలి





- జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

నవతెలంగాణ-బచ్చన్నపేట

రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకురాగానే వాటిని నేచర్ చూసి వెంటనే కొనుగోలు చేసి కేటాయించిన తరలించాలని అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిస్టిక్ మార్కెటింగ్ మేనేజర్ తో మాట్లాడి 3 లారీలు పంపించి కాంటా వేసిన ధాన్యాన్ని రైస్‌మిల్‌కి పంపించమని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రకాష్ రావు, ఏపిఎం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో ఆగమైన రైతన్నలు

మండల కేంద్రంలో అకాల వర్షంతో ఒక్కసారిగా రైతన్నల గుండెలు గుబేలుమన్నాయి. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ఒక్కసారిగా వర్షం కురవడంతో కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన వరి ధాన్యం ఎక్కడికక్కడ నేలపాలు కావడంతో రైతన్నలు గుండెలు బాదుకున్నారు. గత 15రోజుల నుండి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన వరిధాన్యాన్ని మ్యాచర్ పేరుతో కొనుగోలు కేంద్రాల్లోని నిలిచిన ధాన్యం తమ కళ్ళ ఎదుటే కొట్టుకుపోవడంతో రైతన్నలు దిగాలు చెందారు.

అధికారం నిర్లక్ష్యం వల్ల తమ ధాన్యాన్ని సరైన టైం కు కొనుగోలు చేయకపోవడంతోనే రైతన్నలు దెబ్బ తినాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

అంబేద్కర్ అభయ హస్తం ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

- పోరాటాల ఫలితమే మెస్ చార్జీల పెంపు
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు



నవతెలంగాణ-జనగామ

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు దళితుల సంక్షేమం కోసం అంబేద్కర్ అభయ హస్తం పేరుతో రూ.12లక్షలు ఇస్తామని ఇచ్చిన వాగ్దానం చిత్తశుద్ధితో అమలు చేయాలని కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .శుక్రవారం జనగామ ప్రజాసంఘాల కార్యాలయంలో కేవిపిఎస్ జిల్లా స్థాయి సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు తూటి దేవదానం అధ్యక్షత నిర్వహించారు ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు పాల్గొని మాట్లాడుతూ కేవిపిఎస్ విద్యార్థి సంఘాలు దశల వారిగా సాగించిన పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచుతూ ప్రభుత్వం జీవో నెంబర్ 9 విడుదల చేసిందన్నారు. ప్రీ మెట్రిక్ విద్యార్థులు 3 నుంచి 7తరగతుల విద్యార్థులకు రూ. 380, 8 నుంచి10వ తరగతి విద్యార్థులకు రూ.44లు, పోస్ట్ మెట్రిక్ విద్యా ర్థులకు ఇంటర్ నుంచి పీజీవరకు రూ.600లు పెంచిందన్నారు. ఈ పెంపు పెరిగిన ధరల కనుగుణంగా లేదన్నారు . ప్రీ మెట్రిక్ 3 నుండి 7 వ తరగతుల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు 50 రూపాయలు నుండి 175 రూపాయలకు, 8 నుండి 10 వ తరగతులకు రూ.75 నుంచి రూ. 275 కు పెంచడం పట్ల వారు హర్ష వ్యక్తం చేశారు. విద్యార్థుల మెస్ ఛార్జీలపెంపు కోసం కేవీపీ ఎస్ దశల వారిగా అధ్యయన యాత్రలు సర్వేలు, ధర్నాలు నిర్వహించిందన్నారు. సమస్యల పరిష్కారంకోసం విద్యార్థులకు పోరాట మార్గం తప్ప మరో మార్గం లేదన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుంచి విద్యార్థుల మెస్చార్జీలు పెంచలేదు అన్నారు. ఈ ప్రభుత్వం కొంతమేరకైనా విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు, మెస్ చార్జీలు పెంచడం హర్షనీయమన్నారు.

ఈ సమావేశంలో కేవిపిఎస్ జిల్లా కార్యదర్శిబొట్ల శేఖర్, జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, మబ్బు ఉప్పలయ్య, గడ్డం యాదగిరి, జిల్లా కమిటీ సభ్యురాలు హతీయ, శోభ, మేరీ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లిపై కేసు నమోదు చేయాలని కాంగ్రెస్‌శ్రేణుల ఫిర్యాదు

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిపై సిగ్నేచర్ స్టూడియోలో యాంకర్ గా పనిచేస్తున్న ఉపేందర్‌తో అనుచిత వ్యాఖ్యలు చేయిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గాదపాక భాస్కర్, లావుడియా భాస్కర్‌నాయక్‌లు పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా, ప్రజలకు అవినీతి రహిత పాలన తోపాటు సేవలందించి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందించాలనే దఢ సంకల్పంతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తుంటే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు గిట్టకపోవడంతో సిగ్నేచర్ స్టూడియోలో యాంకర్‌గా పనిచేస్తున్న ఉపేందర్ కు అండగా ఉంటూ విమర్శలు చేయిస్తున్నాడని తెలిపారు. శాంతి భద్రతల ఉల్లంఘనకు కుట్రలు చేస్తున్న దయాకర్‌రావుతో పాటు ఉపేందర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకొని, కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారా యణ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమా ర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, పాలకుర్తి మాజీ ఉప సర్పంచ్ మారం శ్రీనివాస్, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, గోనే మ హేందర్‌రెడ్డి, వల్మిడి గ్రామ పార్టీ అధ్యక్షుడు నీరటి చంద్రయ్య, నాయకులు పెనుగొండ రమేష్, బానోతు రమేష్‌నాయక్, గొల్లూరి సురేష్, కంచర్ల అన్నమయ్య, గడ్డం బాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు విజ్జగిరి యశ్వంత్ ఎంపిక


నవతెలంగాణ-లింగాలఘణపురం



ఈనెల 30న హన్మకొండ జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో జరిగినటు ఎస్ జీఎఫ్ అండర్-14 హ్యాండ్ బాల్ ఎంపికల్లో మండలం లోని నవాబుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలవిద్యార్థి విజ్జగిరి యశ్వంత్ వరంగల్ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు హెచ్‌ఎం సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థికి, కృషి చేసిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కాసర్ల ఇంద్రసేనారెడ్డికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ సిద్దిలక్ష్మి , విష్ణుమూర్తి , ఉపాధ్యాయులు, ప్రముఖులు అభినందనలు తెలిపారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కొడకండ్ల



రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ సంకల్పమని ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోసపోకుండా ఉండేందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చడం జరుగుతుందని ఇటు కొనుగోలు కేంద్రాలను రైతులు సద్విని చేసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మక్క పెళ్లి గ్రామంలో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల కాలంలో రైతుల ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను చేపట్టి అమలుపరచడం జరిగిందని ఇది ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు.

త్వరలోనే మరికొన్ని సంక్షేమ పథకాలను మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రారంభించడం జరుగుతుందన్నారు.

పారిశుధ్య సమస్యను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యుడు బొట్ల శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-జనగామ



పట్టణంలోని పలు వార్డులలో నెలల తరబడి పేరుకు పోయిన పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొట్ల శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం)జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ధర్మకంచ ప్రాంతంలో చెత్తాచెదారంతో పేరుకుపోయిన డ్రైనేజీలను పరిశీలించారు. ఈ సందర్భంగా బొట్ల శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ జనగామ పట్టణం ధర్మాకంచ ఏరియాలో డ్రైనేజీ లలో చెత్తపేరుక పోయి మురికి నీటితో దుర్గంధం వెదజల్లుతోందన్నారు. దీనితో దోమల సమస్య అధికమైందన్నారు. దీంతో చుట్టుపక్కల నివసించే ప్రజలకు విష జ్వరాలు సోకుతున్నాయన్నారు. ఈ సమస్యపై ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇప్పటికైనా స్పందించి డ్రైనేజీ లను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల మందు కొట్టి ప్రజల ఆరోగ్యలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు బొర్రా సురేష్, ప్రణయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై చెత్తాచెదారం

- దుర్వాసనతో ప్రయాణికుల ఇబ్బందులు
- పట్టించుకునేదేవరు ?

నవతెలంగాణ లింగాలఘనపురం



జనగామ-సూర్యపేట జాతీయ రహదారిపై జనగామ పట్టణంలోని చెత్తాచెదారం తీసుకుని వచ్చి నె ల్లుట్ల గ్రామ సమీపంలో శ్రీనివా స్ నగర్ కాలనీ వద్ద నెల్లుట్ల పె ద్దచెరువు జనగామ -సూర్యా పేట జాతీయ రహదారిపై చెత్త చెదారం పడేసి వెళ్లుతుండ డంతో చెత్త వ్యర్థాలతో వస్తున్న దుర్వాసనకు ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూత వేటు దూరంలో చెత్త కుప్పలు తిప్పలుగా పడి వేస్తున్న పట్టించుకునే నాథుడే కరువేయడని స్థానికులు అంటున్నారు ఈ చెత్తాచెదారం పక్కనే ఉన్న పెద్ద చెరువులో కలిసి చెరువు నీరు కలుషితమై దుర్వాసన వెదజల్లుతుంది చేపలు సైతం మత్యువాత పడుతున్నాయి జాతీయ రహదారి పొడవున రోడ్డుకు విరువైపులా చెత్తచెదారాన్ని ఇష్టం వచ్చినట్లు పడేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అటు ఆర్టీసీ కాలనీ వారికి ఇటు శ్రీనివాస్‌నగర్ కాలనీ వారికి పక్కనే ఉన్న ఎస్పీఆర్ స్కూలుకు ఈ దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎవరికి ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామపంచాయతీ వారు స్పందించి చెత్త వెయ్యకుండా చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

కులగణన సదస్సును విజయవంతం చేయాలి

డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కులగణన పై నేడు నిర్వహించే జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం సూర్యాపేట రోడ్డులోని భ్రమరాంబ ఫంక్షన్ హాలులో మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక విద్య ఉపాధి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై దిశా నిర్దేశం ఉంటుందని పేర్కొన్నారు. తన అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి వరంగల్ ఎంపీ కడియం కావ్య, భోనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి ముఖ్య అతిథులుగా, స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సింగపురం ఇందిర, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొంటారని, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, డిసిసి కమిటీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

బహిరంగ విచారణకు విజ్ఞప్తులు

వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రవీందర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే అంశంపై బహిరంగ విచారణ కోసం విజ్ఞప్తులు కోరుతున్నట్లు శుక్రవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి బి రవీందర్ తెలిపారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్, సభ్యులు రాష్ట్రంలోని స్థానిక సంస్థల వారీగా వెనుకబాటు తనం దాని స్వభావం, ప్రభావాన్ని సమకాలీన క్షుణ్ణమైన అనుభవ పూర్వక విచారణ నిర్వహించటానికి హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో హాజరు అగుచున్నారని, ఇట్టి విచారణ ఈనెల 2న శనివారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా(హనుమకొండ, వరంగల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ) లోని అన్ని కులాలకు సంబంధించినటువంటి ఆసక్తి కలిగిన ప్రతినిధులు, వారి కులాలలో ఉన్నటువంటి సమస్యలు, రాజకీయపరమైన, సామాజికపరమైన, ఆర్థికపరమైన అభ్యర్థనలు, సలహాలతో పాటు ఆక్షేపణలను కమిషన్ చైర్మన్ లేదా సభ్య కార్యదర్శి పేరిట బహిరంగ విచారణ రోజున 6 సెట్ల కాపీలతో పాటు అఫిడవిట్ (20/-రూపాయలు నాన్ జ్యూడీషియల్ స్టాంపు పేపరుపై) సమర్పించి ప్రత్యక్ష విచారణకు హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో హాజరు కావలసినదిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరినట్లు జనగామ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.రవీందర్ తెలిపారు.

నవంబర్ 4వ తేదీన జాబ్ మేళా

జిల్లా ఉపాధి కల్పన అధికారి టి రజిత

నవతెలంగాణ మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సురెన్స్, మహబూబాబాద్ కంపెనీలో బిజినెస్ డెవలప్ మెంట్ ఎగ్జిక్యుటివ్ ఉద్యోగాల ఎంపిక కోసం నవంబర్ 4వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి టి రజిత ప్రకటనలో తెలిపారు. డిగ్రీ లేదా బిటెక్ ఆ పైన విద్యార్హత కలిగి 20-35 మధ్య వయసు గల నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగ వకాశాలను కల్పించుటకు జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళాకు హాజరు కావాలని సూచించారు. అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్థులు ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జిల్లా కేంద్రంలోని కురవి రోడ్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(నూతన కలెక్టరేట్), రూమ్ నెంబర్ 25, రెండవ అంతస్తులోని జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జాబ్ మేళా ఉంటుందదన్నారు. విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్‌తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ఉపాధి కార్యాలయంలో సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

సీపీఐ(ఎం) మహబూబాబాద్ పట్టణ మహా సభలలు

పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్‌లో 5న, పాత బజార్‌లో 7న, కొత్త బజార్‌లో 12న సీపీఐ(ఎం) మహబూబాబాద్ పట్టణ మహాస భలు నిర్వహించనున్నట్లు పార్టీ పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు , మహబూబాబాద్ పట్టణం లోని ఎల్‌బీజీ నగర్ కాలనీలోని 1,2శాఖ సమావేశం పాటి సారయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్



పాల్గొని మాట్లాడారు. ఎక్కడైతే కార్మికులు, కష్ట జీవుల శ్రమ శక్తి దోపిడీకి గురవుతుందో అప్పుడు ఎర్రజెండా అండగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు. లేదంటే ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్ మహబూబాబాద్ మున్సిపాలిటీకి కేటాయించిన రూ.50 కోట్లు, ఇంటికో ఉద్యోగం. దళిత గిరిజనులకు 3ఎకరాల భూమి ఉచిత హా మీలు కాలగర్భంలో కలిసిపోయాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6గ్యారంటీ పథకాలను అన్నిటినీ వెంటనే అమలు చేయాలని కోరారు. పార్టీ సభ్యులు పాల్గొని మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బడుగుల లక్ష్మయ్య బానోతు లింగన్న, సహాయ కార్యదర్శి ముకరంజన్, పార్టీ సభ్యులు బొజ్జా వెంకన్న, అచ్చ నగేష్, బానోతు బిచ్యనాయక్, హరికిషన్, కిరణ్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

రక్షకభట నిలయాన్ని డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-గార్ల

శాంతి భద్రతలను పరిరక్షించడంలో ప్రజల సహకారంతో పోలీసులు నిరంతరం కృషి చేస్తూ ముందడుగు వేయాలని డిఎస్పీ ఎన్ తిరుపతిరావు అన్నారు. స్థానిక రక్షకభట నిలయాన్ని వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం డీఎస్పీ ఆకస్మికంగా తనిఖి చేశానేజ పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులను పరిశీలించి, వాటిని క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వ హించాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, న్యాయం కోసం పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే బాధితులకు అండగా నిలవాలని అన్నారు. పోలీస్ సేవలు అందరికీ సమానంగా అందేలా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల ఫైల్స్, రికార్డులను పరిశీలించి, నేరాల వివరాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.పోలీసులు విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చే వారితో మర్యాదగా మెలగాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గ్రామాల్లో గస్తీ పెంచాలని



అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటాలని ఎస్సై జీనత్ కుమార్‌కు సూచించారు. ముందుగా పోలీసు సిబ్బందితో డిఎస్పీ తిరుపతి రావు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. డీఎస్పీ వెంట గార్ల-బయ్యారం సిఐ రవికుమార్ ఉన్నారు.



కందికొండ జాతర స్థలాన్ని అడిషనల్ కలెక్టర్ సందర్శన

నవతెలంగాణ- కురవి

కందికొండ జాతర స్థలాన్ని సందర్శించి ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతినితెలుసుకున్న అడిషనల్ కలెక్టర్ లెనిన్ ఉత్సల్ తోప్పో అనంతరం పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమం, మిషన్ భగీరథ శాఖల ఇంజినీర్లతో సమీ క్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ, పీఆర్, ఈఈ- గిరిజన సంక్షేమం, మిషన్ భగీరథ, విద్యుత్ ఏడీ, తహసాల్దార్ సునీల్ రెడ్డి ఎంపీడీఓ, కే వీరబాబు,సంబంధిత ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-తొర్రూరు

ప్రతి విద్యార్థి తరగతి స్థాయి నుంచే సైన్స్ పట్ల అవగాహన కలిగి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలనికోవాలని తొర్రుర్ మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య, తొర్రూర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జిల్లా లక్ష్మీనారాయణ అన్నారు. జనవిజ్ఞాన వేదిక తోర్రుర్ మండల కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ అధ్యక్షతన జన విజ్ఞాన వేదిక తోరూర్ మండల శాఖ గౌరవాధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు రాయిపల్లి యాకయ్య సమన్వయంతో చెకుముకి టాలెంట్ టెస్ట్ గోడపత్రికను స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ తొర్రూర్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిల్లా లక్ష్మీ నారాయణ సి డబ్ల్యు సి జిల్లా చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి తో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జేవీవీ చెకుముకి పత్రికను చదివి శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. 8,9,10 వ తరగతి విద్యార్థులకు చెకుముకి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షలో ఆయా తరగతిలోని విద్యార్థులందరూ పాల్గొనేటట్లుగా ప్రోత్సహించాలని ప్రధానోపాధ్యాయులను కోరారు. అనంతరం తొర్రూరు మండల అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల కోసం సైన్స్ ప్రగతి కోసం సైన్స్, విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక కృషి చేస్తున్నదని అన్నారు. చెకుముకి పరీక్ష పాఠశాల స్థాయిలో నవంబర్ 7న, మండల స్థాయిలో నవంబర్ 21న, జిల్లా స్థాయిలో నవంబర్ 28, రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 13,14,15 న నిర్వహించడం జరుగుతుందన్నారు. కంటాయపాలెం ప్రధానోపాధ్యాయులు తండ ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కోటగిరి కుమార్ గౌడ్, కోశాధికారి ఎద్దు వెంకన్న, చెకుముకి కన్వీనర్ పులి ముత్తులింగం, జెవివి బాధ్యులు పెరుమాళ్ళ రమేష్, కుమార్‌స్వామి, బ్రహ్మానందరెడ్డి, శ్రీధర్ రెడ్డి లింగమూర్తి ,చిరగాని రమేష్, సమతా కన్వీనర్లు జ్యోతి, రేణుకా దేవి, కవిరాజ్, ఎల్లగౌడ్, శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.





పంటలను వ్యవసాయ అధికారుల పరిశీలన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కోరుకొండ పల్లి గ్రామంలో వర్షాకాలం 2024 పంట పంట క్షేత్రాలను సాగును మహబూబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచారకులు అజ్మీరా శ్రీనివాసరావు సందర్శించి రైతులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. వివిధ పంటలలో పురుగులు, తెగుళ్ల నివారణ చర్యల మీద పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం వరి సన్న ధాన్యానికి క్వింటాల్కు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నదని అన్నారు. పంట క్షేత్రంలోనే వరిని ఆరబోసుకుని 17 శాతం లోపు తేమ వచ్చేటట్టుగా చూసుకొని కొనుగోలు సెంటర్లకు తీసుకురావాలని అన్నారు. రైతుల బ్యాంక్ ఎకౌంటు ఆధార్ కోసం అనుసంధానం చేసుకోవాలని, తద్వారా రైతులకు ఓటిపి వస్తుందని అవగాహన కల్పించారు. ప్రాథమిక వ్యవసాయ సంఘం కేసంద్రంను మండల వ్యవసాయ అధికారి బి వెంకన్నతో కలిసి తనిఖీ చేసి పలు రికార్డులు రిజి స్టర్లు, పిఓఎస్ మిషన్, గోడౌను తనిఖీ చేశారు. ప్రతి డీలరు రైతులకు కావలసిన ఎరువులను , ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మాలని అన్నారు. రైతులు ఎరువులను తీసుకునేటప్పుడు తప్పనిసరిగా ఆధార్ కార్డు మీద మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. ప్రతి డీలరు, స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్కులు, ఇన్వైస్లు, పీవోఎస్ మిషన్,స్టాక్ బోర్డులు ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న , పిఎసిఎస్(సిఇఒ) వెంకటాచలం, వ్యవసాయ విస్తరణ అధికారి రవివర్మలు, పిఎసిఎస్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఉపేందర్ పై చర్యలు తీసుకోవాలి : కాంగ్రెస్

నవతెలంగాణ పెద్దవంగర:

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లపై తప్పుడు ఆరోపణలు చేసిన జాటోత్ ఉపేందర్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ సీతారాం నాయక్, బానోత్ వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య కోరారు. నిరాధార ఆరోపణలు చేస్తున్న ఉపేందర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్సై క్రాంతి కిరణ్ కు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మెప్పు కోసం ఎమ్మెల్యే, ఝాన్సీ రెడ్డి లపై తప్పుడు ఆరోపణలు చేయడం దుర్మార్గం అన్నారు. మరోసారి తమ నాయకురాలి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. కార్యక్రమంలో రంగు మురళి గౌడ్, పూర్ణచందర్, దాసరి శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, సుధాకర్, అనపురం శ్రీనివాస్, లింగమూర్తి, బానోత్ సోమన్న, ఎండీ జాను, చిలుక సంపత్, పవన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ఇందిరాగాంధీ సేవలు ఆదర్శనీయం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర:

దేశాభివృద్ధికి దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అందించిన సేవలు ఆదర్శనీయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. ఆమె వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గాంధీ తెచ్చిన సంస్కరణలు, బ్యాంకుల జాతీయం లాంటి ఎన్నో సాహసోపేతమైన నిర?యాలు దేశాభివృద్ధికి బాటలు వేశాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళిగౌడ్, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ జాను, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సీతారాం నాయక్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, సీనియర్ నాయకులు గద్దల ఉప్పలయ్య, రవీందర్ రెడ్డి, ముక్తార్ పాషా, బానోత్ వెంకన్న సోమన్న సంపత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



నరేష్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్తా...

కాంగ్రెస్ నాయకులు అభినందరెడ్డి

నవతెలంగాణ -మరిపెడ

మరిపెడలో నూకల నరేష్‌రెడ్డిని నమ్ముకుని ఉన్న వారి కోసం పని చేస్తానని, ఆయన ఆశయాల కోసం కృషి చేస్తానని స్వర్గీయ నూకల నరేష్ రెడ్డి తనయుడు శ్రీ నూకల అభినవ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో పలువురు కుటుంబాలను ఆయన తన బృందంతో వెళ్లి పరామర్శించారు. వారిలో బొడ్రాయి బజారు చెందిన సుల్తాన్, గత కొంతకాలంగా అనారోగ్య ఉండడంతో వారిపరిస్థితి తెలుసుకొని ధైర్యం చెప్పడం జరిగింది. మరిపెడ పట్టణంలోని ఎస్సీ కాలనీలో బాసి పండు రవికాంత్ ను, బి ఉపేందర్‌కు అనుకోకుండా యాక్సిడెంట్ కావడంతో విషయం తెలిసిన వెంటనే వారిని పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కాలం రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామ్ లాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, మాజీ జెడ్పిటిసి మురళీధర్ రెడ్డి, మెంచు అశోక్, ముదిరెడ్డి నరేష్ రెడ్డి, ముదిరెడ్డి రవీందర్ రెడ్డి, అజయ్, వెంకట సాయి ,ఏడెల్లి పరశురాం, ఏడెల్లి లచ్చులు, మాజీ ఎంపీటీసీ ఇద్దయ్య ఉన్నారు.



వల్లభాయ్ పటేల్ జయంతి

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని (జాతీయ సమైక్యత దినోత్సవంగా) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వీరస్వామి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి అతని విశిష్టత గురించి, ఆయన దేశానికి చేసినటువంటి సేవల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ కే సంతోష్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ మండలం లక్ష్మతండా గ్రామపంచాయతీలోని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచందర్ నాయక్ ఆదేశాలనుసారంగా లక్ష్మతండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోతు అనిల్ ,బానోత్ కర్ణ లక్ష్మతండా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శుక్రవారం సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు కాలు, బానోతు రామ, భావసింగ్ తదితరులు ఉన్నారు.

పారిశుధ్య కార్మికులకు దీపావళి కానుక

నవతెలంగాణ-మహబూబాబాద్

దీపావళి సందర్భంగా శ్రీ వాసవి సేవా ట్రస్ట్ తరఫున పదిమంది పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ చేసినట్లు గరిపెల్లి వెంకటేశ్వర్లు తెలిపారు శుక్రవారం మహబూబాబాద్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ కార్మికులకు చీరలు, స్వీట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి వెంకటేశ్వర్లు, సోమ శ్రీనివాసు, బోడ్ల కామేశ్వరరావు జంగాల వెంకట్ కర్లపాటి కృష్ణారావు పాల్గొన్నారు.





వ్యాయామంతో మెరుగైన ఆరోగ్యం

ప్రముఖ డాక్టర్ విజయకుమార్

నవతెలంగాణ-తొర్రూరు

ప్రస్తుత యాంత్రిక జీవనంలో సగటు మనిషికి వ్యాయామం ఎంతో అవసరమని ప్రముఖ వైద్యులు డాక్టర్ విజయకుమార్ అన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం యూనిటీ వాకర్స తొర్రూర్ వారి ఆధ్వర్యంలో టీ షర్ట్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు విజయకుమార్ టీ షర్ట్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ రోజుల్లో వ్యాయామం ఎంతో అవసరం అన్నారు.దీంతోపాటు ఉదయం స్నేహితులతో కలిసి నడవడం వల్ల ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. ప్రతి ఒకరికి ఆనందకరమైన జీవితం అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనిటీ వాకర్స్ సొసైటీ ప్రెసిడెంట్ గుర్రం వెంకన్న, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని రాంబాబు, కోశాధికారి బేతమల్ల యాకన్న, కమిటీ బాధ్యులు చీకటి వీరస్వామి, రంజాన్, లింగరాజు, ఐలయ్య, వెంకన్న, రామ్మూర్తి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగి ఆరోగ్యవంతంగా ఉండాలి

ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి వారి కుటుంబంతో సహా ఆరోగ్యంగా ఉండాలని డిపో మేనేజర్ పద్మావతి అన్నారు.టి ఎస్ ఆర్టీసీ తొర్రూర్ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్లు కండక్టర్లు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులు



ఆరోగ్య పరిరక్షణ కోసం శుక్రవారం నిష్ణాతులైన డాక్టర్ల పర్యవేక్షణలో గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ స్పౌస్ ప్రోగ్రాం ను టిఎస్ఆర్టిసి తొర్రూర్ డిపో ఆవరణలో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొర్రూర్ డిపోలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి తమ భార్యాభర్తలను తీసుకొని వచ్చి వివిధ రకాల టెస్టులను చేయించుకొని మీ ఆరోగ్యాన్ని, మీ జీవిత భాగస్వామిల ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ఆర్థికంగా బలపడుతుందన్నారు.ఈ కార్యక్రమలో ఎం. ఎఫ్ విజయ, ఎస్‌టి ఐ రజిత, గోపాలరెడ్డి, హెల్త్ వాలంటీర్లు సతీష్, ఉమా, మెకానిక్ లు, శ్రామిక్ లు పాల్గొన్నారు.

హరిపరాల పాఠశాలను ఎంఈఓ తనిఖీ

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



మండలంలోని స్థానిక హరిపిరాల గ్రామంలో ప్రాథమిక పాఠశాలను మం డల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాల విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అం దించాలని ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించాలని ఉపాధ్యా యులకు సూచించారు, పాఠశాలలోని విద్యార్థులను వారి సామర్థ్యాల విద్యా ర్థులను అడిగి తెలుసుకు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు అదేవిధంగా ఒక పాఠ్యాంశాన్ని బోధించి ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక హరిపిరాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు సిఆర్పి ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన కేసముద్రం ఏఎంసీ చైర్మన్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



దీపావళి పండుగ పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్‌ని, డిఎస్పీ తిరుపతి రావు,సీఐ సర్వయ్య లను వారి కార్యాలయాలలో కేసముద్రం జాతీయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ గంట సంజీవ రెడ్డి ,మార్కెట్ చైర్మన్‌తో పాటు ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూరెళ్లి సతీష్, జున్నుతుల దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆర్డీవోను కలిసిన తహసీల్దార్

నవతెలంగాణ-నెల్లికుదురు



తొర్రూర్ డివిజన్ నూతన ఆర్డీవో గణేషుని మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించినట్లు నెల్లికుదురు తహసిల్దార్ కోడి చింతల రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొరూరు డివిజన్ ఆర్డిఓ గా గణేష్ వచ్చినందుకు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపామన్నారు.



విజేతలకు బహుమతులను అందజేత

ఎస్సై రమేష్ బాబు, వ్యాపారవేత్త వేముల బాబ్జి

నవతెలంగాణ-నెల్లికుదురు

డిమార్ట్ ఆధ్వర్యంలో డ్రాలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేసినట్లు నెల్లికుదురు ఎస్సై చిర రమేష్ బాబు ప్రముఖ పారిశ్రామికవేత్త వేముల బాబ్జి తెలిపారు. శుక్రవారం డిమార్ట్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా తీసే కార్యక్రమాన్ని నిర్వహించారు. డిమార్ట్ యజమాన్యం సవిన్ రాజు నగేష్ లక్ష్మీనారాయణ, శ్రీకాంత్‌తో కలిసి మాట్లాడారు. మండల కేంద్రం లోని డిమార్ట్ వారు దసరా దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని 2000 రూపాయలపైబడి సరుకులు కొన్న వారికి డ్రాలో మొత్తం ఐదుగురికి బహుమతులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మహదేవ డిమార్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రముఖులకు దీపావళి శుభాకాంక్షలు : సతీష్‌గౌడ్

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్‌గౌడ్ దీపావళి పర్వదినం సందర్భంగా పలువురు ప్రముఖ నేతలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. హైదరాబాదులో ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, మహ బూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి , అయ్య ప్ప రెడ్డిని వేరువేరుగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన విశ్రాంతి భవనాన్ని ప్రారంభించిన ఎస్పీ

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ పునర్ నిర్మించబడిన నూతన విశ్రాంతి భవనాన్ని జిల్లా అధికారులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. జిల్లా పోలీస్ అధికారులకు ఇతర జిల్లాల నుండి వచ్చే అధికారులకు సరిపడ విశ్రాంతి గదులు లేనందున ముఖ్యంగా మేడారం జాతర, ఇతర ముఖ్య సమావేశాల సమయంలో అధికారులకు సరియైన వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారున్న విషయాన్ని గమనించిన జిల్లా ఎస్పీ సరిపడు వసతులతో విశ్రాంతి గదులను నిర్మించేలా పోలీస్ అధికారిని నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భవన నిర్మాణాన్ని పూర్తి చెపించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ విచ్చేసి జిల్లా పోలీస్ అధికారులతో కలిసి శాస్త్రోత్కంగా పూజలు నిర్వహించి విశ్రాంతి భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం,డిసిఆర్బి డీఎస్పీ రాములు, సీఐ ములుగు శంకర్, పస్రా సిఐ రవీందర్, ఏటూరు నాగారం సిఐ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంతోష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అడ్మిన్ వెంకటనారాయణ, ఎస్సై ములుగు వెంకటేశ్వర్ రావు, ఎస్సై పస్రా కమలాకర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్, మంగపేట ఎస్సై టివిఆర్ సూరి పాల్గొన్నారు.



ఈ నెల 6 నుంచి ప్రతి ఇంటికి సర్వే

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

నవతెలంగాణ- వర్ధన్నపేట

వర్ధన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ సత్య శారద హాజరై మాట్లాడారు ఈనెల 6 నుంచి ప్రతి కుటుంబంలో 56 అంశాలపై సర్వే నిర్వహించడం జరుగుతుందని, అన్ని వివరాలు సక్రమంగా పొందుపరచాలని కలెక్టర్ సూచించారు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన పై 56 నిమిషాల పై సర్వే ఫామ్ పూర్తి చేయవలసి ఉంటుందన్నారు. సర్వేలో అధికారులకు ఉన్న సందేహాలను జిల్లా కలెక్టర్ నివత్తి చేశారు. పలు వివరాలను వెల్లడించారు. 10 బ్లాక్ లకు ఒక సూపర్వైజర్ చొప్పున ఉండడంతో పాటు 150హౌస్ హోల్డర్లకు హౌస్ హోల్డర్లకు ఒక ఎన్యుమరేటర్ ఉంటారన్నారు. 15 రోజుల్లో సర్వే అన్ని వివరాలతో సక్రమంగా నిర్వహించాలని, పూర్తి చేసిన సర్వేను 15 రోజుల్లో డేటా ఎంటర్ చేయాలన్నారు సర్వే వివరాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసేందుకు మండల నోడల్ అధికారి, ఎంపిడిఓ,లు వారి పనితీరు పరిశీలిస్తారన్నారు. సర్వే నిర్దిష్టంగా ఉండేలా చూడాలని వారు సూచించారు.కార్యక్రమంలో సీఈఓ రామిరెడ్డి, జిల్లా పలు శాఖల అధికారులు, వర్ధన్నపేట మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వెంకటరమణ, తహసిల్దార్ విజయసాగర్, ఎంపిఓ ధనలక్ష్మి, పలు శాఖల అధికారులు ఆశా వర్కర్లు పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.



'ఆల్ ఫోర్స్' నరకాసురవధ

విద్యార్థులతో దీపావళి ప్రత్యేక వేడుకలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రతి సంవత్సరానికి ఒకసారి వచ్చే దీపావళిలో ఈఏట విద్యార్థులు ఆల్ఫోర్స్ పాఠశాలలో ప్రత్యేక వేషధారణతో నరకాసురవధ, నాటకాలు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో ఆల్ ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులు ఘనంగా దీపావళి వేడుకలు నిర్వహించారు. ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . దీపావళి పండుగ ప్రత్యేకత తెలిపే విధంగా చిన్నారుల నత్య ప్రదర్శన, నరకాసురవధ నాటకం, ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది . దివ్య జ్యోతుల దీప కాంతుల వెలుగులలో అత్యంత భక్తిశ్రద్ధలతో లక్ష్మీదేవిని పూజించారు. దీపావళి ప్రత్యేకత విషయాలను విద్యార్థులతో కలిసి పంచుకున్న పాఠశాల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దుష్ట శిక్షణ శిష్ట రక్షణార్థం నరకాసురుడి యొక్క వధను సత్యభామ చేతిలో పరాజయం పాలైన విషయాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని పురాణ ఇతిహాసాలను కూడా చదివి ధర్మం ఎలా ఉంటుందో తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





సమ్మక్క-సారలమ్మ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి

211.26 ఎకరాల భూమి బదలాయింపు

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ- ములుగు

శ్రీ సమ్మక్క సారలమ్మ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని ప్రేమనగర్‌లో సర్వే నెంబర్ 837/1 లో 211.26 ఎకరాల భూమిని బదిలాయిస్తూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేసింది. అట్టి విశ్వవిద్యాలన్నీ ములుగు జిల్లాలో ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ములుగు జిల్లాలో వనదేవతలైన సమ్మక్క సారలమ్మ పేర్ల మీద సమ్మక్క సారలమ్మ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం నామకరణం చేస్తూ 900కోట్ల నిధులను మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. కింద గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కావాల్సిన భూమిని అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ములుగు సమీపంలోని 837/1 సర్వేనెంబర్ లో కొంత భూమి, అదేవిధంగా అటవీ శాఖకు చెందిన 100 ఎకరాలకు పైగా భూమిని పరిశీలించారు. అందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 10,58, 31,250 రూపాయల విలువ గల 211ఎకరాల 26 గుంటల భూమిని ఉచితంగా సమ్మక్క సారలమ్మ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 114 ఈ రోజు బదిలాయించింది. ఇప్పటికే శ్రీ సమ్మక్క సారలమ్మ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ములుగు మండలం జాకారం సమీపంలోని వైటిసి లో తరగతులను ప్రారంభించింది. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీకి భూమి కేటాయించడంతో ఇక యూనివర్సిటీ కోసం శాశ్వత నిర్మాణాలు చేపట్టడం కోసం శ్రీకారం చుట్టాలున్నారు. విశ్వవిద్యాలయం కావాల్సిన మిగతా భూమి బదలాయింపుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటలు ముమ్మరంగా కొనసాగిస్తుంది.





కల్తీ లేని నిత్యావసర సరుకులు అందించడమే లక్ష్యం

మున్నూరు కాపు మహిళా మాక్స్ సొసైటీ

కార్యనిర్వాహన అధికారి పుటం పురుషోత్తమ రావు

నవతెలంగాణ -తాడ్వాయి

ఉత్పత్తిదారుని నుండి వినియోగదారునికి నేరుగా మధ్యాదలారి లేకుండా కల్తీ లేని నిత్యావసర సరుకులు అందించడమే ఏర్పడ్డ సంస్థనే మున్నూరు కాపు మహిళా పరిస్పర సహాయ సహకార సంఘం లిమిటెడ్ (మున్నూరు కాపుమహిళా మాక్స్ సొసైటీ)అని మేడారం లోని సమ్మక సారలక్క వనదేవతలను శుక్రవారం దర్శనం చేసుకున్నారు. అనంతరం అతిథి గహంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల మధుసూదన్ పటేల్ అధ్యక్షతన జరిగిన మున్నూరు కాపు మహిళా మాక్స్ సొసైటీ డైరెక్టర్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమములో సొసైటీ ఉన్నత కార్యనిర్వాహన అధికారి పుటం పురుషోత్తమరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరు గాలం ఎండనక, వాన అనక, పకతి విలయాలను తట్టు కొని పంటలు పందిస్తే పండించిన పంటలకు గిట్టు బాటు ధర రాక మధ్య దళారిలా మోసలకు మోస పోతున్నారని ఆయన వాపోయారు. రైతులు పండించిన పంటలను నేరుగా గిట్టు బాటు ధరచ్చి రైతు ఉత్పత్తులను కొని మహిళా మాక్స్ ద్వారా సహకార పద్ధతిలో వినియోగదారుని కి అందించి అటు రైతుకు ఇటు వినియోగ దారునికి న్యాయం చేస్తుంది అని అన్నారు సంస్థ చైర్ పర్సన్ ఏటిగడ్డ అరుణ పటేల్ మాట్లాడుతూ వస్తు సేకరణ చేసి సభ్యులు పంచు కోవడం పరస్పర సహాయం సహకారం అందించు కోవడం కల్తీ లేని వస్తువులతో సభ్యుల ఆరోగ్యాలు కాపాడడం ముఖ్య ఉద్దేశము అన్నారు. మున్నూరు కాపు మహిళా మాక్స్‌లో సభ్యులుగా చేరాలి అంటే ఒక వంద రూపాయలు షేర్ వాల్యూ అని అటువంటి షేర్స్, ఒక సభ్యురాలు 10 వరకు పర్మితంగా కొనవచ్చు అన్నారు. వినియోగితా సేవలు పొందడానికి సాధారణ సభ్యత్వము వంద రూపాయలు కట్టాలని అన్నారు కార్యక్రమం లో 25 మంది జిల్లా డైరెక్టర్ లతో ఉన్నత కార్యనిర్వహన అధికారి పుటం పురుషోత్తం రావు ప్రమాణ స్వీకారం చేపించి ఎన్నిక ధ్రువ పత్రములు అంద చేశారు.

ఈ కార్యక్రమంలో ఏటిగడ్డ అరుణ పటేల్ చైర్ పర్సన్‌గా డైరెక్టర్‌లుగా ఆవుల విజయ లక్ష్మి రామారావు పటేల్, పిట్టల సుజాత మధుసూదన్ పటేల్, పెండల సరస్వతి సంపత్ పటేల్, మిల్కూరి లక్ష్మి కన్నయ్య పటేల్,నాగిశెట్టి పద్మ ప్రసాద్ పటేల్, బొజ్జ రజిత రమేష్ పటేల్ వేల్పుల మాదవి శ్రీనివాస్ పటేల్, చిందం ఇందిరా మహేందర్ పటేల్, ఆకుల రాధికా సత్యనారాయణ పటేల్, పర్వత సంధ్య సతీష్ పటేల్, అన్న పూర్ణ సంపత్ పటేల్, పోరెడ్డి జయ శ్రీనివాస్, మట్టి మంజుల బాలరాజు పటేల్, మున్నూరు సావిత్రి జయపాల్‌రెడ్డి, గోపాల విజయలక్ష్మి బాలరాజు, మాలి నిర్మల కరుణాకర్ , ఉప్పు పద్మ రవీందర్ పటేల్, కడారి మహేశ్వరీ రమేష్ బాబు పటేల్, బీ యస్ లక్ష్మి దేవి సుధీర్ పటేల్, ముంగి చంద్ర కళ ధనంజాయ్ పటేల్, బండారు శోభ రవీందర్ పటేల్ ప్రమాణ స్వీకారం చేశారు.

బైక్ అదుపు తప్పి తీవ్ర గాయాలు..

నవతెలంగాణ-తాడ్వాయి

బైకు అదుపు తప్పి భార్యా-భర్త, పిల్లలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని మేడారం శివరాం సాగర్ చెరువు ప్రాంతంలో శుక్రవారం చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం కామారం(పిటి) గ్రామానికి చెందిన కొర్నెబెల్లి నరేందర్(అటవీ శాఖలో కాంట్రాక్టు ఉద్యోగి), అతని భార్య పిల్లలతో, ఇదే(తాడ్వాయి)మండలం బయ్యక్కపేట్ గ్రామానికి చెందిన చందా లక్ష్మీనారాయణ నే (బావమరిది) బంధువు ఇటీవల మతి చెందాడు. ఈరోజు "బరువులు" ఉండడంతో ఈ కార్యక్రమానికి వెళ్లి, తిరిగి వస్తున్న క్రమంలో మేడారం సమీపంలోని శివరాంసాగర్ చెరువు మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి పడిపోయింది. దీంతో కొర్నెబెల్లి నరేందర్, అతని భార్య పిల్లలు తీవ్ర గాయాల పాలయ్యారు. 108 ద్వారా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ పట్టణానికి తరలించారు. వీరి పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఏబీసీడీ వర్గీకరణకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అనుకూలమే

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఏబిసిడి వర్గీకరణకు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును, ఎవరు వ్యతిరేకించలేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వ్యతిరేకం కాదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య అన్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొందరు ఎమ్మార్పిఎస్ నాయకులు రాష్ట్రంలోనే కేవలం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును టార్గెట్ చేసి మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. సుప్రీం కోర్టు తీర్పును దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్వాగతించడం జరగిందన్నారు ఈ తీర్పును తెలంగాణలో,ప్రతి ఎమ్మెల్యే స్వాగతి స్తున్నారన్నారు. కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలో ఉన్న మాల ఎమ్మెల్యేలు గడ్డం వినోద్,గడ్డం వివేక్,ఎంపీ గడ్డం వంశీలను అక్కడ ఉన్న మాదిగలు వ్యతిరేకించడం లేదని,వర్ధన్నపేట నియోజక వర్గంలో ఎమ్మార్పిఎస్ సోదరులు మాత్రం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను ఎందుకు టార్గెట్ చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాదిగ సోదరులను, కాంగ్రెస్ పార్టీలో పని చేసే మాదిగ సోదరులను ఆదరిస్తూ, ప్రోత్సహి స్తున్నారన్నారు. ఎమ్మార్పిఎస్ సోదరులు నిరంతరం ఎమ్మెల్యే నాగరాజును వారి వ్యక్తిగత ప్రయోజనం కోసం విమర్శించడం సరైన పద్ధతి కాదని నరుకుడు వెంకటయ్య వారికి హితువు పలికారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ

శనివారం | నవంబర్ 2, 2024 | www.navatelangana.com

గురుకుల విద్యార్థులకు ఎంఈవో అభినందనలు

నవతెలంగాణ-వేలేరు



తెలంగాణ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన మండల, జిల్లా స్థాయి కళోత్సవం పోటీలలో పాల్గొని ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ విభాగంలో అత్యంత ప్రతిభకనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన తెలంగాణ బాలుర గురుకుల విద్యాలయం వేలేరు విద్యార్థులు, ప్రిన్సిపాల్ డాక్టర్ రౌతు అజయ్‌కుమార్‌కు ఎంఈఓ ఎం.చంద్రమౌళి, జెడ్పిహెచెస్ వేలేరు కాంప్లెక్స్ హెచ్‌ఎం జి.రాజన్న, మండల ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ విభాగం లో పాల్గొననున్న విద్యార్థులు అభిషేక్, సాయి, అంజి, సాజిద్‌సాహు, అశ్వత్ రాహుల్, లెనిన్ ల ప్రతిభను, గైడ్, మ్యూజిక్ టీచర్ ఎస్ మానస సేవలను కొనియాడారు. విద్యార్థుల ప్రతిభనుగుర్తించి ప్రోత్సహిస్తూ సహకరిస్తున్న టిజిఆర్ఎస్ (బాలుర) వేలేరు ఉపాధ్యయబందాన్ని అభినందించారు. అలాగే ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన క్రీడా పోటీలలో ఖోఖో పోటీలు అండర్ 14 లో ఇదే పాటశాల టిజిఆర్ఎస్ (బాలుర) 8వ తరగతికి చెందిన డీ.నరేష్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కళోత్సవ పోటీల ఇంచార్జి పోతుల ఉమాదేవి, జి కోటేశ్వర్ రావు, బాలయ్య, దయానంద్, సంజీవ్, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరకాల ఏఎంసీ చైర్మన్‌కు మాజీ చైర్మన్ అభినందన

నవతెలంగాణ-శాయంపేట



పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి శుక్రవారం మండలంలో 8 కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కాగా, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్‌రెడ్డి పూలమొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. తాజా, మాజీచైర్మన్లు ఒకేచోట క లుసుకోవడం, ఇద్దరు శుభాకాంక్షలు తెలియజేసుకోవడంతో అక్కడ నవ్వులు విరబూసాయి.

మున్నూరు కాపు సంఘం మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండలం మున్నూరు కాపు సంఘం మండల కమిటీని గురువారం సంగం రాష్ట్ర రైతు ఆర్గనైజేషన్ సెక్రటరీ దామరకొండ కొమురయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా జక్కుల రఘు, ఉపాధ్యక్షులుగా జంగిలి రవీందర్, నూనె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా అడుప ప్రభాకర్, కార్యదర్శిగా కోల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా చందా విజయేందర్, కోశాధికారిగా మాడిశెట్టి చిరంజీవి, సీనియర్ సలహాదారులుగా చింతల భాస్కర్, యూత్ అధ్యక్షులుగా శ్రీరాముల అనిల్, కోల లక్ష్మణ్, సలహాదారులుగా మోతె వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులుగా జక్కుల సంపత్, శ్రీరాముల మహేందర్, రైతు నాయకులు పల్లె మొగిలి, గాజ మల్లయ్య, కూతురు మల్లయ్య, ధనంజయ, సాంబరావు, సంతోష్, వెంకటేశ్వర్లు లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

అంగరంగ వైభవంగా దీపావళి వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని 24 గ్రామాలలో గురువారం, శుక్రవారం దీపావళి పర్వదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. 80 శాతం ప్రజలు శుక్రవారం రాత్రి కేదారేశ్వర వ్రతాన్ని జరుపుకున్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్ళిన ప్రజలు కూడా నోములకు గ్రామాలలోకి రావడంతో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారుల నుండి మొదలుకొని పెద్దలు కూడా టపాకాయలు, బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించడంతో వెలుగులు విరబూసాయి.

డీఎంహెచ్‌ఓకు సన్మానం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ డీఎంఅండ్‌హెచ్‌ఒగా డాక్టర్ అప్పయ్య బాధ్యతలు స్వీక రించిన సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా శాలువాతో సన్మా నం చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు తప్పకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎన్ హెచ్ ఎం కార్యక్రమాలు విజయ వంతం చేయాలనీ డిఎంఅండ్‌హెచ్‌ఓ ఉద్యోగులను కోరారు. జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, వేల్పుల సారంగపాణి, వైద్యాధికారి పుట్ట మహేందర్ రావు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓబీసీ జిల్లా కో-ఆర్డినేటర్‌గా పవన్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా కో ఆర్డినేటర్ గా కల్లూరి పవన్ ను నియమించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా ఓబీసీ చైర్మన్ బొమ్మతి విక్రమ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని నెలల నుండి కాంగ్రెస్ పార్టీ లో చురుకుగా పని చేస్తున్న క్రమంలో నియమించడం జరిగింది. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ నా పై నమ్మకం తో ఈ పదవి ఇచ్చినందుకు ఓబీసీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. నా నియామకానికి సహకరించిన ఓబీసీ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్,53 డివిజన్ అధ్యక్షులు బాబా భాయ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎర్ర మహేందర్, నాయకులు రాజేష్, సంఘాల ప్రణీత్ తదితరులకు కతజ్ఞతలు తెలిపారు.

పోలీసు అధికారులకు ఘన సన్మానం

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్సై గోదారి రాజ్‌కుమార్‌ను ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ జిల్లా అధ్యక్షురాలు లోకిని స్వరూప, ఉపాధ్యక్షురాలు అంబాల స్వరూపలు మ ర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలీసుల సహకారంతో పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహాయ పడతామని వారు తెలిపారు. నిస్వార్థంతో మంచి పనులు చేసే వారికి పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటామని సీఐ పులి రమేష్ తెలిపారు.

రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం : ఎమ్మెల్యే నాగరాజు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రైతులు క్షేమంగా ఉండాలి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500రూపాయల బోనస్ ప్రకటించిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 64వ డివిజన్ పరిధిలోని టేకులగూడెం గ్రామంలో దర్గా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్లకొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే నాగరాజు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు దీని కోసం 25వేల కోట్ల నిధులను సమకూర్చినట్లు తెలిపారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాలు పండించిన 500బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. దొడ్డురకం, సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడురోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహరెడ్డి, పాక్స్ చైర్మన్ వనం రెడ్డి, సొసైటీ డైరెక్టర్స్, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘుచందర్, కాజీపేట మండల అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు నీలం రజినీ, మండల కిసాన్ అధ్యక్షుడు నీలం వేణు, డివిజన్ అధ్యక్షుడు కుర్ల మోహన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు శివరాజ్ డివిజన్, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు, ఎమ్మార్వో, రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

మత్స్య కార్మికుల జీవనోపాధికే ఉచిత చేప పిల్లల పంపిణీ : ఎమ్మెల్యే

నవతెలంగాణ-శాయంపేట



మత్స్య కార్మికులు ఆర్థికంగా ఎదగడానికి, వారికి జీవనోపాధి కల్పించడానికి ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని జోగంపల్లి శివారులోని చలివాగు ప్రాజెక్టులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత చేపపిల్లల విడుదల కార్యక్రమం చేపట్టగా, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ పాల్గొని ప్రాజెక్టులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి, మత్స్య సొసైటీ చైర్మన్ గండి రాజమౌళి, ఉపాధ్యక్షులు రాజు, సభ్యులు మోరే నరేష్, పల్లెబోయిన సురేష్, కుక్కల తిరుపతి, ఆనంద్, శంకర్, భాస్కర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేప పిల్లలు ఎదిగే వరకు కార్మికులు ఓపిక పట్టాలని, మార్కెట్లో అమ్మకాలు అయ్యే విధంగా కార్మికులు సహకరించాలని సూచించారు. ప్రాజెక్టులో దళారి వ్యవస్థ ఉండదని స్పష్టం చేశారు. గతంలో ఎమ్మెల్యే చేప పిల్లలు పోసి వ్యాపారం చేశారని, తాను కార్మికుల పక్షాన అండగా నిలబడ్డానని గుర్తు చేశారు. కార్మికులు, సొసైటీ సభ్యులు ముకుమ్మడి చర్చలు పెట్టుకొని సమన్వయంతో పని చేయాలని, సొసైటీని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం జవాబుదారితనంగా ఉంటుందని, ఎలాంటి అవినీతి లేకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

కార్మికులకు, సొసైటీ అభివద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా ఇచ్చారు. మండలంలో 75 చెరువులు, ఒక రిజర్వాయర్ ఉండగా రిజర్వాయర్లో 12 లక్షల చేప పిల్లలకు మొదటి విడతలో ఆరు లక్షల చేప పిల్లలను విడుదల చేస్తున్నామని, రెండో విడతలో మిగిలిన 6 లక్షల చేప పిల్లలు పోస్తామని, చిన్న కుంటలలో 6 లక్షల చేప పిల్లలు పోయనున్నట్లు తెలిపారు.

కొనుగోలు కేంద్రం వద్ద మహిళా రైతు నిరీక్షణ

3 రోజులుగా ధాన్యానికి కాపలా - కేంద్రం ప్రారంభించడంతో హర్షం

నవతెలంగాణ-శాయంపేట



తాము పండించిన వరి ధాన్యాన్ని విక్రయించడానికి గత మూడు రోజుల క్రితం కొనుగోలు కేంద్రానికి తీసుకురాగా ధాన్యం వద్ద కాపలాగా నిరీక్షిస్తున్నారు. మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బత్తిని ఐలి కొ మురు భర్తకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఉన్న 5 ఎకరాలలో వరి పంట సాగు చేసి, పంట చేతికి రావడంతో జోగంపల్లి శివారులోని మినీ సమ్మక్క సారలమ్మ ప్రాంగణంలో పంటను ఆరబెట్టుకుంటున్నారు. శుక్రవారం ధాన్యం సమీపంలోని వెదురు చెట్ల కింద నిరీక్షిస్తూ ఉండడం, అక్కడే భోజనం చేస్తూ ఉండడం నవతెలంగాణ క్లిక్ మనిపించింది. ఎట్టకేలకు శుక్రవారం ఓడిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించడం, ఎక్కువ తూకం వేయద్దని, తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం, ట్రక్ షీట్ జారీ చేశాక రైతులకు ధాన్యంతో సంబంధం లేదని, డబ్బులు రైతుల ఖాతాలలో జమ అవుతాయని ఎమ్మెల్యే తెలపడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన ఊకంటి రాజిరెడ్డి, బిల్లా శ్రీనివాస్, లోకలబోయిన మల్లయ్య అనారోగ్యాలతో బాధపడుతూ ఇటీవల మరణించారు. గురువారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి సందర్శించి వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మండలంలోని ప్రగతి సింగారం మాజీ సర్పంచ్ పోతు సుమలత రమణారెడ్డి దంపతులు ఇటీవల నూతన గృహప్రవేశం చేయగా గండ్ర దంపతులు సందర్శించి శుభాకాంక్షలు తెలియజేసి, పట్టు వస్త్రాలను బహుకరించారు.

వారి వెంట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, నాయకులు చిట్టిరెడ్డి జైపాల్ రెడ్డి, గాజె రాజేందర్, పసుల ప్రవీణ్, మాందాడి రాజు, రూపురెడ్డి రాజిరెడ్డి, సమ్మిరెడ్డి, రామరాజు, మోహన్, కరన్ బాబు పాల్గొన్నారు.

క్షుద్ర పూజల కలకలం..

చిన్నగూడూరు-చిన్న గూడూరు

టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ప్రపంచం ముందుకు సాగుతున్నా కొంత మంది క్షుద్రపూజలు చేయడం కలకలం రేపుతోంది. సైన్స్ శరవేగంగా అభివృద్ధి చెందుతూ అంతరిక్షంలో దూసుకుపోతున్నా.. కొన్ని మూఢనమ్మకాలు మాత్రం ప్రజలను వెంటాడుతూనే ఉన్నాయి. క్షుద్ర పూజల పేరుతో సామాన్య ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇలాంటి ఘటనలు నిత్యం ఎక్కడో ఒకచోట వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలంలోని ఉగ్గంపల్లీ గ్రామంలో శుక్రవారం క్షుద్ర పూజలు కలకలం స ష్టించాయి. ఆ గ్రామానికి చెందిన ముత్యం రంజిత్ ఇంటి ముందు క్షుద్రపూజల ఆనవాళ్ళు ఉండడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. నిమ్మకాయలు, పసుపు ముగ్గు వేసి, వడ్ల గింజలు, రేకు మొక్కును సైతం అక్కడ వదిలి వెళ్లడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఇది అల్లరి మూకల పనా, లేక వేరే ఏదైనా ఉందామని పోలీసులు ఆరా తీస్తున్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ తొర్రూర్ రూరల్

బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మాజీ జెడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్ అన్నారు శుక్రవారం టిఆర్ఎస్ యూత్ విభాగం నాయకుడు శ్రీనివాస్ తల్లి మల్లమ్మ దశదిన కార్యక్ర మాలకు హాజరై మల్లమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా తప్పకుండా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎఫ్ ఆర్ ఓ దీకొండ యాకయ్య, మాజీ సర్పంచ్ గుంటుక యాదాలక్ష్మి యాకయ్య, బీఆర్ఎస్ గ్రామ ఇంచార్జ్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, బిఆర్ఎస్ తొర్రూర్ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రం రాజు,మండల నాయ కులు పులి వెంకన్న బోలగాని వెంకన్న , ఎస్టీ సెల్ నాయకుడు జటోత్ యాకేశ్ , ఆవుల ఉపేందర్, బీఆర్ఎస్ నాయకులు దానం రమేష్, మాజీ వార్డు సభ్యులు నలమాస సుధాకర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని నాంచారి మదూర్ గ్రామానికి చెందిన దీకొండ శ్రీనివాస్ కుటుంబానికి మదూర్ సహాయనిధి ద్వారా గ్రామ యువత శ్రీనివాస్ కుటుంబానికి 76,000 ఆర్థిక సహాయం దాతల ద్వారా అందించడం జరిగింది. దీనికి సహకరించిన గ్రామ యువత స్నేహితులకు దీకొండ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

మంద కృష్ణ కలిసి రావాలి

జాతీయ మాలమానాడు రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్

నవతెలంగాణ -మరిపెడ

దళితుల రాజ్యాధికారం కోసం మందకృష్ణ మాదిగ కలిసి రావాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం జాతీ య మాలహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ చేపట్టిన మాలల మహా పాదయాత్ర మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడకు శుక్రవారం చేరుకుంది. జేఎంఎం మండల అధ్యక్షుడు గుమ్మడి ప్రభా కర్ ఆధ్వర్యంలో స్థానిక కాకతీయ కళాతోరణం వద్ద పాదయాత్ర బ ందానికి ఘన స్వాగతం పలికారు. జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ తో కలిసి పిల్లి సుధాకర్ మాట్లాడుతూ.. దళితులను రాజ్యాధికారం దిశగా పయనించకుండా విచ్చిన్నం చేసే ఉబిలోనే మందకృష్ణ మాదిగ ఉన్నారని మండిపడ్డారు. న్యాయ వ్యవస్థను కూడా ప్రభావి తం చేసేలాగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పాదయాత్రలో జే ఎం ఎం జిల్లా అధికార ప్రతినిధి చిట్టమల్ల మహేష్, మాల జర్న లిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చంద శ్రీనివాస్,జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్, జిల్లా కార్యదర్శి మెరుగు సంజీవ, మాల యువత తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు ఏనమల రాకేష్,జేఎం ఎం జిల్లా కార్యదర్శి బెస్త సంజీవరావు,జిల్లా నాయకులు చందా వెంకన్న,కోటపాటి వెంకన్న,అనిల్, వీరన్న బత్తిని చిన్ని కుడితిట్టి వెంకట మల్లు , తదితరులు పాల్గొన్నారు.

ఇద్దయ్య కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చెడుపల్లి ఎలేందర్ తండ్రి చెడుపల్లి ఇద్దయ్య ఇటీవల గుండెపోటుతో మర ణించాడు. శుక్రవారం సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సభ్యులు రవి, కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్,కుమార్, బాబు,ఎ ఎస్ ఆర్, సారయ్య వెంకటేశ్వర్లు లక్ష్మీ సరిత స్పందన లలిత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు రాజు మృతి

నవతెలంగాణ - కురవి

మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు కాని గంటి రాజు అనారోగ్యంతో మృతి చెందారు. డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దివంగత నూకల నరేష్ రెడ్డి తనయుడు నూకల అభినవ్ రెడ్డి శుక్రవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు నూతక్కి నరసింహారావు, బాదే నాగయ్య, కిన్నెర మల్లయ్య, వెంకన్న, వినోద్, శ్రీనివాస్, రఘు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీసీ కమిషన్ పర్యటన

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

వెనుకబడిన తరగతుల కులాల అభివృద్ధి, సామాజిక రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నేతృత్వంలో నేడు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు హనుమకొండ కలెక్టరేట్ లో సమావేశం కానున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి వరంగల్ (వరంగల్, హనుమకొండ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి , మహబూబాబాద్, జనగాం) జిల్లాల ప్రజలు బీసీ కమిషన్ చైర్మన్, బృందం సభ్యులకు అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు. బిసి కమిషన్ సభ్యులు జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాల వారు వారి సామాజిక, రాజకీయ, మరియు ఆర్థిక విశ్లేషణ పై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు, ప్రజా ప్రతినిధులు, ఆసక్తికలవారు తమ అభిప్రాయాలను రాత పూర్వకంగా బీసీ కమిషన్ బృందం వారికి అందజేయవచ్చన్నారు. అభ్యర్థనతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన పార్మెట్‌ను పూరించి (6) సెట్లను హనుమకొండ కలెక్టరేట్‌లో బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులకు అభిప్రాయాలను తెలియజేయవచ్చు అని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి ఉన్నారు.

ప్రతిఘటన పోరాటమే అమరవీరులకు నిజమైన నివాళి

నవతెలంగాణ-బయ్యారం

ప్రతిఘటన పోరాటాలను ముందుకు తీసుక పోవడమే అమరవీరులకు అర్పించే నిజమైన విప్లవాంజలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు అన్నారు. నవంబర్ ఒకటి నుండి తొమ్మిది వరకు అమ రవీరుల సంస్మరణ సభలు నిర్వహించడంలో భాగంగా శుక్రవారం మండలంలోని వెంకట్రాం పురంలో దొరన్న సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది. ముందుగా దొరన్న స్మారక భవనం పై దొరన్న కుమార్తెలైన కళావతి, లైలా జండా ఆవిష్కరించారు. అమరులు కొడుకు గంటి యాకన్న, అంగోత్ ఈరియ, అంగోత్ బాల్యా స్మారక స్తూపం పై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ నాయకులు రామచంద్రుల మురళి జెండా ఆవిష్కరించారు. అనంతరం అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నంద గిరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య, జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్యలు మాట్లాడారు. 1969 లో సిపిఐ ఎంఎల్ పార్టీగా ఆవిర్భవించిందన్నారు. చంద్ర పుల్లారెడ్డి, తరిమెల నాగిరెడ్డి సత్యనారాయణ సింగ్, దేవులపల్లి వెంకటేశ్వరరావు, కొల్లా వెంకయ్య, పొట్ల రామ నరసయ్య, నీలం రామచంద్రయ్య, మాదాల నారాయణస్వామి, రవన్న బాటన్న, దొరన్న పైలా వాసుదేవరావు తదితరుల నాయకత్వంలో దోపిడీ పీడన అణిచివేత, అసమానతలు లేని నవ సమాజ నిర్మాణానికి పోరాటాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తోకల వెంకన్న, గుడి బోయిన రమేష్, నందగిరి సత్యం, బొల్లం సోమక్క, దొడ్డి తిరుమలేష్, కొండ సాయమ్మ, అంగోతు మంగ్య, తేజావత్ రామచంద్రు, హుస్సేన్, అజ్మీర తేజ పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయ సాధనకై పాటుపడదాం

సీపీఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి

నవతెలంగాణ-నెల్లికుదురు

పేదల రాజ్యం కోసం సాగిన మహత్తర విప్లవ పోరాటంలో మరణించిన అమరుల ఆశయ సాధనకై పోరాడుదాం అని సిపిఐఎంఎల్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. అమరులను స్మరించుకుంటూ నవంబరు 1 నుంచి 9వరకు జరుగు అమరవీరుల సభలు జరిపే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల వారోత్సవాల లో భాగంగా నేడు మండలం లోని రావిరాల, ఆలేరు లలో బట్టు అంజయ్య(సురేష్‌న్న)గూడె గణపతి స్తూపాలపై పై జెండా ఆవిష్కరించారు. "దేశంలో సాగిన సాగిన విప్లవ పోరాటంలో వందలు వేల మంది భరతమాత వీరపుత్రులు తమ అమూల్యమైన ప్రాణాలు త్యాగం చేశారని అన్నారు. వారి ఆశయమైన నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని ముందుకు తీసుకు పోవడానికి కృషి చేయాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం బడా బూర్జువా,సామ్రాజ్యవాదుల ప్రయోజనాల కోసం దేశ సర్వసంపదలను అప్ప చెప్తున్నదని అన్నారు. దేశంలో కులం పేరుతో మతం పేరుతో భాషా పేరుతో ప్రజల మధ్య చీలికలు తెస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వెంకటేశ్వర్లు ముంజంపల్లి వీరన్న పల్లెల పాపారావు ఈర్ల వెంకన్న, మోష యాకయ్య సంపత్ రమేష్ రంగయ్య తోపాటు లక్ష్మి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు .

అమరవీరుల ఆశయ సాధన కృషి చేద్దాం

నవతెలంగాణ-గార్ల

భారత విప్లవ ఉద్యమంలో భూమి కోసం, భుక్తి కోసం, దేశ విముక్తి కోసం అనేక మంది కమ్యూనిస్టులు, విప్లవకారులు తమ ప్రాణాలు అర్పించారని వారి ఆశయ సాధనకొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని న్యూడెమోక్రసి మండల కార్యదర్శి జి.సక్రు పిలుపునిచ్చారు. నవంబర్ 1- 9 వరకు అమరవీరుల సంస్మరణ ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో అమరవీరులను స్మరిస్తూ ప్రదర్శన నిర్వహించి పార్టీ కార్యాయం ఎదుట మంగిలాల్, గోపాలపురంలో జడ మల్లయ్య స్తూపం వద్ద మట్టపల్లి వీరభద్రం, తునికాకు అమరవీరుల స్తూపం వద్ద శ్రీను, పినిరెడ్డిగూడెం గ్రామంలో కేళోత్ భద్రు స్తూపం వద్ద ఆయన సతీమణి కేళోత్ బద్రి, ఉపేందర్ లు,పోచారం గ్రామంలో ఎస్ కే బీజాని స్తూపం వద్ద అతని సతీమణి ఎస్ కే బీజాని లు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు సాగిస్తూనే పాలకులు మన ముందుకు తెస్తున్న అభివృద్ధి నిరోధక, దోపిడీ అణిచివేత విధానాలపై సంఘటితమై సమర శీల పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. నాయకులు సిహెచ్ గణేష్, వి. సక్రు, మాలోతు మాన్య, సర్వయ్య,రుక్యారావు,కె.మహేష్, లక్ష్మణ్, మోతిలాల్, గంగు, నబి తదితరులు పాల్గొన్నారు.

నేడే రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఎస్ జి ఎఫ్ 68వ రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు నేడు కేసముద్రం స్టేషన్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ప్రారం భం కానున్నాయి.అండర్ 17,19 వయసు గల బాలబాలికల విభాగంలో ఉమ్మడి పది జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొననున్నారు. శనివారం సాయంత్రం ప్రారంభం కానున్న ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా, మండల ప్రజలు, యువకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు హాజరై విజయవంతం చేయాలని కార్యనిర్వాహకులు, ప్రధానోపాధ్యాయులను బందెల రాజు, బండారు నరేందర్, కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, చెడుపల్లి ఐలయ్య, నాగనబోయిన వెంకటేశ్వర్లు,ముదిగిరి సదయ్య, సింగారపు ఉపేందర్ తదితరులు కోరారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్న ఎమ్మెల్యే

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర

నేడు మండలం కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాగా మండల వ్యాప్తంగా పెద్దవంగర, పోచంపల్లి, గంట్లకుంట, అవుతాపురం, వడ్డెకొత్తపల్లి, రామచంద్రు తండా, చిట్యాల, చిన్నవంగర, కాన్వాయిగూడెం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో తొమ్మిది వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, బీసీ తండా, బొమ్మ కల్, వడ్డెకొత్తపల్లి, కొరిపల్లి, పెద్దవంగర, ఉప్పెరగూడెం, పోచంపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో 7వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

పారా మెడికల్ కోర్సుల గడువు పొడిగింపు

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర పారామెడికల్ బోర్డు హైదరాబాద్ వారి ఉత్తర్వుల ప్రకారం డీయంఎల్‌టి, డీఇసిజి పారామెడికల్ కోర్సులకు గాను అడ్మిషన్ పొందడానికి దరఖాస్తులను ఈనెల 30 నుండి నవంబర్ 11వ తేదీ వరకు పొడిగించినట్లు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ వెంకన్న తెలిపారు. దరఖాస్తులు ప్రభుత్వ వైద్య కళాశాల మహబూబాబాద్‌లో 11.11.2024 వరకు స్వీకరించ నున్నట్టు తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తుతో పాటు అన్ని సర్టిఫికెట్స్ యొక్క జిరాక్స్ కాపీస్ స్వీయ ధ్రువీకరణతో జతపర్చాలన్నారు. అభికేషన్‌లో తప్పుడు సమాచారం, సంబంధిత సర్టిఫికెట్లు సమర్పించకుంటే ఆ దరఖాస్తు తిరస్కరించబడుతుందని అన్నారు. దరఖాస్తు ఫారం, సూచనల కోసం www.tspmb.telangana.gov.inవెబ్సైట్ ను సందర్శించాచ్చని ఆయన పేర్కొన్నారు.